**విలేకరులు కావలెను**

నవ భారత్ జాతీయ తెలుగు దినపత్రిక గత 14 సం॥లుగా పాఠకుల ఆదరాభిమానాలు పొందుతూ అంచెలంచెలుగా ఎదిగి దినదినాభివృద్ధి చెందుతూ 15వ సం॥లో అడుగు పెట్టి. ప్రతిరోజు కొన్ని లక్షల మంది వీక్షిస్తున్న, నవ భారత్ జాతీయ తెలుగు దినపత్రికలో తెలంగాణ వ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లో జిల్లా రిపోర్టర్లుగా పనిచేయుటకు అనుభవజ్ఞులైన విలేకరులు కావలెను.

అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

కొత్త వారికి కూడా అవకాశం కల్పించబడును.

ఆసక్తి కలవారు సంప్రదించగలరు

జి. వెంకటేశ్వర్లు
నవ భారత్ కో-ఆర్డినేటర్
సెల్: 9849 128 915




# నవభారత్

జాతీయ తెలుగు దినపత్రిక

Click Here
E - PAPER

శనివారం 02 - 08 - 2025 | హైదరాబాద్ | అల్లంనేని శేషగిరిరావు | సంపుటి: 19 | సంచిక: 277 | పేజీలు : 12 | వెల : 2/-

# కాళేశ్వరం కమిషన్ నివేదికపై కమిటీ ఏర్పాటు

**హైదరాబాద్ – నవభారత్ ప్రతినిధి**

సీఎం రేవంత్‌రెడ్డికి సమర్పణ.. కాళేశ్వరంపై పీసీ ఘోష్ కమిషన్ నివేదికను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఇవాళ(శుక్రవారం ఆగస్టు 1) అధికారులు సమర్పించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో సీఎం రేవంత్‌రెడ్డికి నివేదికను అధికారులు అందజేశారు. ఈ నివేదికను అధ్యయనం చేసి పూర్తి సారాంశాన్ని తయారు చేసేందుకు కమిటీని నియమించింది తెలంగాణ ప్రభుత్వం. నీటిపారుదల శాఖ సెక్రటరీ, న్యాయ శాఖ సెక్రటరీ, జీఏడీ సెక్రటరీ సభ్యులుగా కమిటీని నియమించింది. ఈ నివేదికను అధ్యయనం చేసి పూర్తి సారాంశాన్ని ఈనెల 4వ తేదీన రాష్ట్ర కేబినెట్‌కు పీసీ ఘోష్ కమిషన్ సమర్పించనుంది.



## బనకచర్ల విషయంలో గత కేసీఆర్

# ప్రభుత్వం తప్పు చేసింది..

**వికారాబాద్ జిల్లా: – నవభారత్ ప్రతినిధి**

బనకచర్ల ప్రాజెక్టు సంపూర్ణంగా పూర్తయితే తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతుందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేసి ప్రాజెక్టు నిర్మాణానికి అడ్డుకట్ట వేశామని గుర్తుచేశారు. బీఆర్ఎస్ నాయకుల తప్పిదాలు బయటకు వస్తాయని పసిగట్టి తమ ప్రభుత్వంపై ముందే ఆరోపణలు చేస్తున్నారని మహేష్ గౌడ్ దుయ్యబట్టారు. బీఆర్ఎస్ అధినాయకత్వంపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌సంచలన 2లో

## సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌పై కొనసాగుతున్న విచారణ..

# కస్టడీలో డాక్టర్ నమ్రత



**హైదరాబాద్ – నవభారత్ ప్రతినిధి**

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇవాళ(శుక్రవారం) డాక్టర్ నమ్రతను పోలీసులు కస్టడీకి తీసుకున్నారు. సృష్టి కేసు వ్యవహారంలో తొలిరోజు కస్టడీలో భాగంగా డాక్టర్ నమ్రతను పోలీసులు విచారిస్తున్నారు. సుమారు ఐదు గంటలుగా నమ్రతకు గోపాలపురం పోలీసులు ప్రశ్నలు సంధిస్తున్నారు. నార్త్ జోన్ డీసీపీ కార్యాలయంలో విచారణ కొనసాగుతోంది.అయితే.. చైల్డ్ ట్రాఫికింగ్‌పై అడిగిన ప్రశ్నలకు నమ్రత నోరు మెదపడం లేదని సమాచారం. ఎటువంటి తప్పు చేయలేదంటూ సమాధానం చెబుతున్నట్లు తెలుస్తోంది. తాను ఎవరినీ బెదిరించలేదని, మోసం చేయలేదని పేర్కొంది. నిజనిజాలు త్వరలోనే బయటపడుతాయని పోలీసులతో నమ్రత చెప్పినట్లు తెలుస్తోంది.ప్రశ్నల వర్షం..నమ్రత ఏజెంట్లు, ఆశా వర్కర్ల పాత్రపైనా పోలీసులు ఆరా తీస్తున్నారు. ఒక్కొక్క దంపతుల వద్ద ఎంత పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేశారని ప్రశ్నిస్తున్నారు. విజయవాడ, వైజాగ్, హైదరాబాద్ సృష్టి ఫెర్టిలిటీ బ్రాంచీలపై వివరాలు సేకరిస్తున్నారు. ఇప్పటివరకూ ఎంతమంది తల్లిదండ్రులకు పిల్లలను సరోగసి పేరుతో విక్రయాలు జరిపారు..? న్యాయవాది వృత్తి పేరుతో కొడుకు జయంత్ కృష్ణ బాధితులను బెదిరించడంపై పోలీసులు ప్రశ్నిస్తున్నారు. ఫెర్టిలిటీ సెంటర్లో నమోదు చేసుకున్న తల్లిదండ్రుల వివరాలపైనా ఆరా తీస్తున్నారు. ఎలాంటి పశ్చాతాపం లేకుండా పిల్లలను దత్తతకు అరేంజ్ చేశామని బహిరంగంగానే నమ్రత చెబుతున్నట్లు సమాచారం. హైదరాబాద్‌లోని చంచల్‌గూడ జైలో ఖైదీగా ఉన్న డాక్టర్ నమ్రతను ఇవాళ (శుక్రవారం) పోలీసులు కస్టడీకి తీసుకున్నారు. ఇవాల్టి నుంచి ఐదు రోజులపాటు 2లో

## 'వాయిస్ ఆఫ్ హైదరాబాద్ అకాడమీషియన్స్' ఆధ్వర్యంలో

# ఆగష్టు 3న అద్భుత ప్రోగ్రామ్




**హైదరాబాద్ – నవభారత్ ప్రతినిధి**

'దేశమంటే మట్టి కాదోయ్.. దేశమంటే మనుషులోయ్' అని చాటిన గురజాడ బాటకి నిదర్శనంగా.. భారతదేశ గడ్డపై ఉన్న ప్రతి ఒక్కరి గుండెల్లో దేశభక్తిని తట్టి లేపి, ఏకతాటిపైకి తీసుకొచ్చిన సందర్భం పహల్గాం ఉదంతం. దేశ నుదుటి తిలకంపై మత మౌఢ్యులైన ముష్కర్లు, భారత మాత ముద్దుబిడ్డల ప్రాణాలను హరించి వేశారు. మన మాతృమూర్తుల నుదుట సింధూరాన్ని చెరిపేశారు. అయినా అదరని, బెదరని భరత వనితల ధైర్యం, ముష్కర్లకు బుద్ధి చెప్పిన మన జవానుల సాహసం మాటల్లో చెప్పలేనిది.భారతదేశ గడ్డపై జరిపిన పహల్గాం మారణ హోమానికి దీటుగా చెప్పిన సమాధానమే ఆపరేషన్ సిందూర్. ప్రహల్గాం ఉగ్రదాడికి.. భారత్ ప్రతీకారం తీర్చుకుంది. 2025 మే 7న తెల్లవారుజామున ఒంటిగంట సమయంలో ఆపరేషన్ సిందూర్ పేరిట పాకిస్థాన్ ఉగ్రవాద స్థావరాలపై భారత్ ఆర్మీ దాడులు చేసింది. అయితే పాక్ దాడుల్లో అమరుల త్యాగాలను స్మరించుకుంటూ 2లో


# మెరుపు దాడులు.. భారీగా నగదు స్వాధీనం: ఏసీబీ




**హైదరాబాద్ – నవభారత్ ప్రతినిధి**

ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది లంచం డిమాండ్ చేస్తే వెంటనే తమకు ఫిర్యాదు చేయాలని రాష్ట్ర ప్రజలకు తెలంగాణ అవినీతి నిరోధక శాఖ ఉన్నతాధికారులు శుక్రవారం హైదరాబాద్‌లో సూచించారు. అవినీతిని నిరోధించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు విస్తృతంగా కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. అందులో భాగంగా బహిరంగ ప్రదేశాల్లో పోస్టర్లు, స్టిక్కర్లు ద్వారా అవినీతికి వ్యతిరేకంగా ఫిర్యాదులు చేసేలా ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు.అయితే రాష్ట్రంలో అవినీతి 2లో

# భూపాలపల్లి బైపాస్ రోడ్డుకు నిధులు



## ఫలించిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య కృషి

**భూపాలపల్లి : – నవభారత్ ప్రతినిధి**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని భూపాలపల్లి పట్టణానికి బైపాస్ రోడ్డు నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాల డాక్టర్ కడియం కావ్య పలు మార్లు కేంద్ర రోడ్లు, రవాణా మంత్రి నితిన్ గడ్కరీ ని కలసి కోరారు. భూపాలపల్లి పట్టణంలో 2లో



# హైకోర్టులో ఊరట..

**హైదరాబాద్ – నవభారత్ ప్రతినిధి**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి జగదీష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. ఇరువురిపై మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసును న్యాయస్థానం కొట్టేసింది. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా తనపై సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేశారని తీన్మార్ మల్లన్న ఫిర్యాదు మేరకు కేటీఆర్, జగదీష్ రెడ్డిపై కేసు నమోదు చేశారు పోలీసులు.అయితే తమపై నమోదైన కేసును కొట్టేయాలని కేటీఆర్, జగదీష్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. గత కొన్ని నెలలుగా 2లో

నవభారత్

శనివారం 02 ఆగష్టు 2025

## భూపాలపల్లి బైపాస్ రోడ్డుకు నిధులు

మొదటిపేజీ తరువాయి

ప్రధానంగా భారీ ట్రాఫిక్, బొగ్గు రవాణా, పవర్ ప్లాంట్ యాక్టివిటీల వల్ల ఎన్‌ఎచ్-353సి మీద తీవ్ర వాహన రద్దీ పెరగడంతో పట్టణమధ్యలో ప్రమాదాలు పెరిగిపోతున్నాయని ఎంపీ కేంద్రమంత్రికి వివరించారు.గత మూడు సంవత్సరాల్లో 576 రోడ్డుప్రమాదాలు జరగడంతో దాదాపు 233 మంది ప్రాణాలు కోల్పోవడం జరిగిందన్నారు. ఈ పరిస్థితులను అధిగమించడానికి భూపాలపల్లి పట్టణాని దాటి వెళ్లే ప్రత్యేక బైపాస్ రోడ్డు పనులను వెంటనే చేపట్టాలని కేంద్ర మంత్రిని ఎంపీ కోరారు. రూ.250 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న బైపాస్ రోడ్డులో, రూ.175 కోట్లు నిర్మాణ పనులకు, రూ.75 కోట్లు భూసేకరణకు వినియోగించాలని ఈ నిధులను 2025- 2026 వార్షిక ప్రణాళికలో చేర్చాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు స్పందించిన కేంద్ర రోడ్లు, రవాణా మంత్రి నితిన్ గడ్కరీ భూపాలపల్లి పట్టణానికి బైపాస్ రోడ్డు నిర్మాణానికి ఈ వార్షిక ప్రణాళికలో నిధులు మంజూరు ఇస్తామని తెలియజేసారు. అందుకు సంబంధించిన డీపీఆర్ ను తయారు చేసి టెండర్ పనులు పూర్తి చేస్తామని వివరణాత్మక లేఖ ద్వారా కేంద్ర మంత్రి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యకు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ%౯% భూపాలపల్లి పట్టణ ప్రజల ఎన్నో ఏళ్ళ సమస్య తీరనుందన్నారు. బైపాస్ రోడ్డు నిర్మాణంతో ట్రాఫిక్ సమస్య, ప్రజల భద్రతో పాటు ప్రయాణదూరంలో లాభం కలుగుతుందని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య ఆశాభావం వ్యక్తం చేశారు.

## బనకచర్ల విషయంలో గత కేసీఆర్ ప్రభుత్వం తప్పు చేసింది.. మహేష్ గౌడ్ ఫైర్

మొదటిపేజీ తరువాయి

ఆరోపణలు చేశారు. బనకచర్ల విషయంలో గత పాలకులదే ముమ్మాటికీ తప్పు అని విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, హరీష్‌రావు తాకట్టు రాజకీయాలు చేసి ఆంధ్ర పాలకులకు మేలు చేశారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ నేతల తప్పిదాలను సరిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్దంగా ఉందని ఆ దిశగా అడుగులు వేస్తోందని ఉద్ఘాటించారు. తాకట్టు పెట్టిన వాటాను వెనక్కు తేవడానికి ప్రయత్నిస్తుంటే బీఆర్ఎస్ నాయకులు తమ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు మహేష్ కుమార్ గౌడ్.ఇవాళ(శుక్రవారం) వికారాబాద్ జిల్లాలోని పరిగిలో మహేష్ కుమార్ గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా పరిగిలో జనహిత పాదయాత్ర ముగింపు అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో 2014 నుంచి మొన్నటి వరకు గత బీఆర్ఎస్ పాలకులు చేసిన తప్పిదాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని తెలిపారు. అప్పటి ఆంధ్ర పాలకులకు కేసీఆర్, హరీష్‌రావు తలొగ్గి కాంప్రమైజ్ అయ్యారని ఫైర్ అయ్యారు మహేష్ కుమార్ గౌడ్. బనకచర్ల ప్రాజెక్టు సంపూర్ణంగా పూర్తయితే తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతుందని మహేష్ కుమార్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేసి ప్రాజెక్టు నిర్మాణానికి అడ్డుకట్ట వేశామని గుర్తుచేశారు. బీఆర్ఎస్ నాయకుల తప్పిదాలు బయటకు వస్తాయని పసిగట్టి తమ ప్రభుత్వంపై ముందే ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. బనకచర్ల విషయంలో గత కేసీఆర్ ప్రభుత్వం తప్పు చేసింది...దాన్ని సరిదిద్దే క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

## 'వాయిస్ ఆఫ్ హైదరాబాద్ అకాడమీషియన్స్' ఆధ్వర్యంలో ఆగష్టు 3న అద్భుత ప్రోగ్రామ్

మొదటిపేజీ తరువాయి

వారికి జోహార్లు తెలిపేందుకు ఒక కార్యక్రమాన్ని హైదరాబాద్ లో నిర్వహించబోతున్నారు. ఈ భావోద్వేగ ఘటన వల్ల భారతీయులపై పడిన ప్రభావం గురించి ఈ సభలో చర్చిస్తారు. ఎ.బి.ఆర్.ఎస్.ఎం అఖిల భారతీయ శైక్షిక మహాసంఘ్ తరపున 'వాయిస్ ఆఫ్ హైదరాబాద్ అకాడమీషియన్స్' ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.ఈనెల 3(ఆదివారం)న ఉదయం 10 గంటలకు హైదరాబాద్ లోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా గచ్చిబౌలిలో ఈ విజయోత్సవ సభ నిర్వహిస్తారు. కాగా, ఎ.బి.ఆర్.ఎస్.ఎం అనేది ఒక టీచర్స్ యూనియన్. అయినప్పటికీ ఈ సంస్థ దేశభక్తి.. జాతీయ భావజాలంతో ముందుకెళుతోంది. ఈ కార్యక్రమానికి అతిరథ మహారథులైన అతిథులెందరో హాజరవుతున్నారు.వీరిలో ఎం.వెంకయ్య నాయుడు (మాజీ ఉపరాష్ట్రపతి), డాక్టర్ జి.సతీష్ రెడ్డి(ఫార్మా చైర్మన్ , డాక్టర్ సుబ్బారావు పావులూరి (సీఎండీ అనంత్ టెక్నాలజీస్), గుంతా లక్ష్మణ్ జి(నేషనల్ జాయింట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ, ఎ.బి.ఆర్.ఎస్.ఎం), డాక్టర్ సీహెచ్ ప్రీతి రెడ్డి (డైరెక్టర్ మల్లారెడ్డి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్), డాక్టర్ జి.రామేశ్వరరావు డైరెక్టర్ (ఎస్‌సీఐ) తదితరులు ఉన్నారు.ఇంకా, దేశానికి అనన్యమైన సేవలనందిస్తున్న యు.రాజబాబు(. మిస్సైల్స్ అండ్ స్ట్రాటజిక్స్ సిస్టమ్స్), లెఫ్టినెంట్ జనరల్ కరణ్ బీర్ సింగ్, మేజర్ జనరల్ అజయ్ మిశ్రా, జి.చంద్రమౌళి, డాక్టర్ జగన్నాథ్ నాయక్, ప్రతిక జి.సెల్వ, అజిత్ బి.చౌదరి సహా పెద్దలు ఈ కార్యక్రమానికి హాజరవుతున్నారు.దేశ నిర్మాణంలో అధ్యాపకుల పాత్ర ఎనలేనిది.

## సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌పై కొనసాగుతున్న విచారణ.. కస్టడీలో డాక్టర్ నమ్రత

మొదటిపేజీ తరువాయి

నమ్రతను గోపాలపురం పోలీసులు విచారించనున్నారు. నమ్రతపై హ్యూమన్ ట్రాఫికింగ్‌తోపాటు పలు కేసులు నమోదు అయ్యాయి. పిల్లలు లేని దంపతులను టార్గెట్‌గా చేసుకుని భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేసినట్లు గుర్తించారు. సృష్టి ఫెర్టిలిటీ సెంటర్లో సరోగసి మాటున శిశువుల విక్రయాలు, అలాగే ఇతరుల స్పర్మ్ తో పిల్లలు పుట్టేలా చేశారనే ఆరోపణలపై డాక్టర్ నమ్రతను పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే.

## కేటీఆర్, జగదీష్ రెడ్డికి హైకోర్టులో ఊరట..

మొదటిపేజీ తరువాయి

న్యాయస్థానంలో వాదనలు వినిపించారు ఇరువైపు న్యాయవాదులు. ఇరువైపులా వాదనలు ముగియడంతో గత నెల 11న తీర్పు రిజర్వ్ చేసింది హైకోర్టు. ఫేక్ వీడియోలపై ఎలాంటి ఆధారాలు లేవని తీన్మార్ మల్లన్న దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. ఈ మేరకు ఇవాళ(శుక్రవారం) కేసును కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో కేటీఆర్, జగదీష్ రెడ్డికి భారీ ఉపశమనం లభించింది.తాజాగా ఎమ్మెల్సీ కవితపై తీన్మార్ మల్లన్న అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ.. తెలంగాణ జాగృతి కార్యకర్తలు మల్లన్న కార్యాలయంపై దాడి చేశారు. అయితే కొన్ని రోజులు వాడీవేడిగా నడిచిన దాడి ప్రస్తావన ఆ తర్వాత ఎందుకో డీలా పడింది. అయితే కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తీన్మార్ మల్లన్నపై ఇప్పటివరకూ బీఆర్ఎస్ పార్టీ కానీ కేటీఆర్ కానీ స్పందించికపోవడం గమనార్హం.

## మెరుపు దాడులు.. భారీగా నగదు స్వాధీనం: ఏసీబీ

మొదటిపేజీ తరువాయి

అధికారులపై మెరుపు దాడులు చేసినట్లు చెప్పారు. ఆ క్రమంలో 2025 జులై మాసంలో మొత్తం 22 అవినీతి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఆ జాబితాలో ట్రాప్ చేయడం, లెక్కకు మించిన ఆదాయం కలిగి ఉండడం, క్రిమినల్ మిస్ కండక్ట్ తదితర కేసులు ఉన్నాయని పేర్కొన్నారు. ట్రాప్ కేసుల్లో రూ.5.75 లక్షలు, లెక్కకు మించిన ఆదాయం కేసులో రూ.11.5కోట్ల విలువైన ఆస్తులు వెలుగులోకి వచ్చాయన్నారు.అలాగే ఆర్టీఏ, చెక్ పోస్టులు, సబ్ రిజిస్ట్రార్ తదితర కార్యాలయాల్లో ప్రత్యేక తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. ఆ సమయంలో లెక్కల్లోకి రాని రూ.1.49 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. అయితే ఈ ఏడాది జనవరి నుంచి జులై మాసం వరకు 148 కేసులు నమోదు చేసినట్లు తెలిపింది. ఈ కేసులో ప్రమేయం ఉన్న మొత్తం 145 ప్రభుత్వ ఉద్యోగులు / ఔట్ సోర్సింగ్ సిబ్బందిని అరెస్ట్ చేశామన్నారు.

# అబద్దాల హరికృష్ణ నోరు జాగ్రత్త

### మా నాయకుడిపై నోరు జారితే బడతపూజ తప్పదు -మా గ్రామ అభివృద్ధి అంత హరీష్ రావు కృషినే

**నవభారత్ సిద్దిపేట నియోజకవర్గ ప్రతినిధి ఆగష్టు 01**

సిద్దిపేట పట్టణ పరిధిలోని ఒకటవ వార్డు లింగారెడ్డిపల్లి లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో %దీ=ూ% పార్టీ రాష్ట్ర నాయకులు మెరుగు మహేష్, మాజీ సర్పంచులు బొండ్ల రామస్వామి, గడ్డం లక్ష్మి, మాజీ ఎంపీటీసీలు కదుర్ల బాలయ్య, బండి రంగయ్య, బండరుపల్లి శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కదుర్ల హేమంత్, మాజీ పార్టీ అధ్యక్షులు పోతుల మహేష్, బోనాల ఉప్పలయ్య, ప్రస్తుత వార్డు అధ్యక్షులు రాయవేని ప్రశాంత్, మేర్గు మాధవ్, మోహన్ గార్లతో కలిసి మాట్లాడుతూ...మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రెండు సంవత్సరాలు గడుస్తున్న నామమాత్రపు పనులతో పాలన కొనసాగిస్తూ అభివృద్ధి పరిపాలనలో స్వర్ణయుగం తెచ్చిన మా ప్రియతమ నేత, గౌరవ మాజీ మంత్రివర్యులు హరీష్ రావు పై విమర్శలు చేయడం విడ్డురంగా ఉందని తీవ్రంగా ప్రతిఘటించారు, రెండు సంవత్సరాల కాంగ్రెస్ కాలంలో కేవలం పది పన్నెండు లక్షలతో అభివృద్ధి ప్రొసీడింగులు తెచ్చి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ ఏ ప్రోటోకాల్ లో కొబ్బరికాయలు కొడుతున్నారని, ఆయన మా వార్డు కౌన్సిలర్ కాదని, మా పట్టణ మున్సిపల్ చైర్మన్ కాదని, నియోజకవర్గంలో ప్రజలు తిరస్కరించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాత్రమేనని అన్నారు, పైగా ఆయన హరీష్ రావు పల్లెలను, పట్టణాన్ని అభివృద్ధిలో పట్టించుకోలేదని ప్రజల్లో అబద్ధాలు చెప్తున్నారని మా వార్డులో గత పదేళ్ళలో గ్రామంలోని మొత్తం

- సీసీ రోడ్ల నిర్మాణానికి కోటి నలభై లక్షలు మంజూరు చేశారని,
- అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణం కోసం కోటిన్నర వేచించి పూర్తి చేశారని,
- ఎస్సి కాలనీ నుండి కరీంనగర్ బైపాస్ వరకు బీటీ రోడ్డు నిర్మించారని,
- వడ్డెర కాలనిలో సీసీ రోడ్ల నిర్మాణానికి 12 లక్షల రూపాయలు మరియు డ్రైనేజీల నిర్మాణానికి 12 లక్షలు రూపాయలు,
- నిరుపేదలకు ఇండిపెండెంట్ హౌస్ తరహాలో 25 డబుల్ బెడ్రూమ్ ఇండ్లు కట్టించారని, నర్సాపూర్ కేసీఆర్ నగర్ లో మరో 17 మందికి డబుల్ బెడ్రూం ఇచ్చారని,
- కాలనిలో 20 లక్షలతో బీటీ రోడ్డును పూర్తి చేశారని,
- ముదిరాజ్ ఫంక్షన్ హాల్ కు %జూ=% ఫండ్ ద్వార 1 కోటి 50 లక్షలు మంజూరు చేశారని,
- మాదిగ కుల సంఘ భవనానికి 22 లక్షలతో పూర్తి చేశారని,
- గొల్ల కుర్మల సంఘాలకు 2 లక్షల 50 వేల రూపాయలు,
- రెడ్డి సంఘానికి పది లక్షల రూపాయలు,
- పద్మశాలి సంఘానికి 24 లక్షల రూపాయలు,
- వడ్డెర సంఘానికి 10 లక్షల రూపాయలు,
- కుమ్మరి సంఘానికి 5 లక్షల రూపాయలు,
- వడ్ల కమ్మరి సంఘానికి 5 లక్షల రూపాయలు,
- మాల సంఘానికి 18 లక్షల రూపాయలు,
- కోతుల వారికి 6 లక్షలు,
- మిషన్ కాకతీయలో భాగంగా తిమ్మలకుంట చెరువు అభివృద్ధికి 20 లక్షలు, జిల్లెల కుంటకు 8 లక్షలు, కుమ్మరికుంట 5 లక్షలు, కట్టుకొనికుంటా 5 లక్షలు, చింతల చెరువు మత్తడి బ్రిడ్జి నిర్మాణానికి 7 లక్షలు మరియు పూడికతీత, కట్ట అభివృద్ధి పనులకు 50 లక్షలు,
- అదే విధంగా మహంకాలమ్మ ఆయాల సీసీ రోడ్డు మరియు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి 15 లక్షలు,
- దుర్గమ్మ దేవాలయానికి గ్రానైట్ 1 లక్ష 50 వేలు,
- బీరప్ప దేవాలయానికి స్థల కేటాయింపు,
- మహంకాలమ్మ దేవాలయానికి స్థల కేటాయింపు,
- మాల ఫంక్షన్ హాల్ కొరకు స్థల కేటాయింపు,
- ముదిరాజ్ ఫంక్షన్ హాల్ కు స్థల కేటాయింపు,
- అలాగే స్మశానవాటికి నిర్మాణానికి 21 లక్షల రూపాయలు,

ఇలా ఒక్క మా వార్డు పరిధిలోనే అన్ని కలిపి పది నుండి పదిహేను కోట్ల అభివృద్ధి పనులు జరిగాయి, అందుకే ఇన్నాళ్లు లింగారెడ్డిపల్లి %దీ=ూ% పార్టీ కంచుకోటగా నిలబడ్డాము, కానీ అబద్దాలు చెప్పి ప్రజల్లో విష ప్రచారం చేస్తే కలబడి బరిగిసి నిన్ను మా పొలిమేరలో కూడ అడుగు పెట్టనివ్వం కబడ్దార్, మా నాయకుడు నేర్పిన ప్రజాస్వామ్య స్పూర్తితోనే వేచి చూస్తున్నాం, మళ్ళీ ఇష్టానుసారంగా మాట్లాడితే వెంటాడి తరుమూతమని హెచ్చరించారు, నీవు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో యువకులను వాడుకొని వదిలేశారని రేచగట్టే ప్రసంగాలు చేస్తున్న నీవు అసలు తెలంగాణ ఉద్యమ సమయంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మీ నాయకుల చెప్పుల వద్ద కాపలా ఉండి వారి దృష్టిలోపడి లీడర్ కావాలనుకున్న నీకు చెంచాగిరి మనస్తత్వం తప్ప, తెలంగాణ ఉద్యమం గురించి పేగులు తెగేవరకు కొట్లాడిన హరీష్ రావు గారి ఉద్యమ స్ఫూర్తి నీకేం తెలుసు, ఉద్యమం గురించి మాట్లాడే నైతికత నీకు లేదు, ఇంకా మా నాయకుడిపై మరోసారి పిచ్చిపిచ్చిగా మాట్లాడితే ప్రజల్లో ప్రతిఘటనలు తప్పవని హెచ్చరించారు,ఈ సమావేశంలో పార్టీ నాయకులు మెరుగు కృష్ణవేణి, కెమ్మసారం శ్రీనివాస్, పోతుల నరేష్, తాటికొండ పర్శరాములు, బండి మధు, పోతుల మోహన్, కాగితం పర్శరములు, కాశావేని కనకయ్య, పెర్క వినయ్, పేరక రాజయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.





# మహిళల భద్రతే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం : ఎస్పీ రోహిత్ రాజు

### షీ టీమ్స్ మరియు ఏ హెచ్ టి యు కార్యాలయాల్ని సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**నవభారత్ కొత్తగూడెం ఆగష్టు 01**

మహిళలలపై జరుగుతున్న నేరాలను అడ్డుకొని వారికి న్యాయం చేయడానికి వీలుగా ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ తరపున ఏర్పాటు చేసిన టీజీ డబ్ల్యూ ఎస్ డబ్ల్యూ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేకమైన విభాగమే షీ టీమ్స్ అని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలిపారు.ఈ రోజు కొత్తగూడెం పట్టణంలోని చుంచుపల్లిలో గల షీ టీమ్స్ మరియు ఏ హెచ్ టి యు కార్యాలయాలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ సందర్శించారు. ముందుగా షీ టీం మరియు ఏ హెచ్ టి యు కార్యాలయ పరిసరాలను పరిశీలించారు.మహిళలపై లైంగిక వేధింపులు,ర్యాగింగ్,ఈవ్ టీజింగ్,బ్లాక్మెయిలింగ్ మరియు ఇతర ఇబ్బందులు ఎదుర్కునే మహిళలు జిల్లా షీ టీమ్స్ ను నేరుగా సంప్రదించవచ్చని తెలిపారు.జిల్లా షీ టీమ్స్ ఫోన్ నంబరు ౹8712682131౹ కి ఫోన్ చేసి తమ సమస్యని తెలియజేసుకోవచ్చని అన్నారు.ఫిర్యాదు చేసిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని అన్నారు.ఫిర్యాదు అందుకున్న వెంటనే నేరస్తుడిని షీ టీం కార్యాలయానికి కి పిలిచి వారి కౌన్సెలింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.పరిస్థితిని బట్టి నిందితుడిపై కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు.బాలికలకు,మహిళలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా నిర్భయంగా షీ టీమ్స్ ను సంప్రదించాలని తెలియజేసారు.జనాలు రద్దీగా ఉండే ప్రదేశాలలో,రైల్వేస్టేషన్,బస్టాండ్లు మరియు కళాశాలల వద్ద షీ టీమ్స్ సభ్యులు నిరంతరం సంచరిస్తూ ఆకతాయిల ఆగడాలను నిరోధిస్తూ మహిళలకు అండగా నిలవాలని సూచించారు.మానవ అక్రమ రవాణా చేసి వారి అవయవాలను విక్రయించడం,వారితో వెట్టిచాకిరీ చేయించడం,వ్యభిచారంలోకి లాగడం,బాల్య వివాహాలు చేయడం లాంటివి జరగకుండా ఏ హెచ్ టి యు సిబ్బంది భాద్యతగా పనిచేయాలని సూచించారు.ఇటువంటి నేరాలు జరగకుండా ఉండడానికి నిరంతరం జిల్లా మొత్తం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు.మఫ్టీ దుస్తులలో సంచరిస్తూ నేరాలు జరగడానికి అవకాశం ఉండే ప్రదేశాలలో ఏ హెచ్ టి యు మరియు షీ టీం సిబ్బంది నిరంతరం సంచరిస్తూ ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో షీ టీం సీఐ రాము,ఏఎస్సై నాగయ్య,మరియు షీ టీం సభ్యులు మల్లికాంబ,రాంబాబులు పాల్గొన్నారు.






# జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు వేగంగా అనుమతులు మంజూరు చేయాలి

### - పి.ప్రావిణ్య జిల్లా కలెక్టర్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవభారత్ ఆగస్ట్ 1.**

కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పరిశ్రమల ప్రమోషన్ కమిటీ సమావేశం. జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు వచ్చిన దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని నిర్ణీత వ్యవధిలోగా అనుమతులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. కలెక్టర్ అధ్యక్షతనకలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమల ప్రమోషన్ కమిటీ (డిపిసి) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కన్వీనర్ గా జిల్లా పరిశ్రమల కేంద్రం మేనేజర్ తుల్జా నాయక్ వ్యవహరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు.జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటుకు అవసరమైన అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రత్యేకంగా ఎస్సీ ఎస్టీ వర్గాలకు చెందిన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడానికి ప్రభుత్వం రూ. 28 లక్షల సబ్సిడీ కి డిపిసి ఆమోదం తెలిపింది.ఈ వర్గాలకు చెందిన యువత పరిశ్రమల స్థాపనలో ముందుండాలని ప్రభుత్వం అందిస్తున్న రాయితీని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.రా మెటీరియల్స్ సరఫరా, భూ కమతాల మంజూరు,విద్యుత్ కనెక్షన్లు అనుమతుల కోసం దరఖాస్తు చేసిన పరిశ్రమల విషయమే సమావేశంలో చేర్చించారు. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన అనుమతులు పూర్తి చేసిన ఫైళ్లను త్వరితగతిన ఆయా శాఖల అధికారులు అనుమతులు మంజూరు చేయాలని కలెక్టర్ సూచించారు . ఈ సందర్భంగా జిల్లా పరిశ్రమల కేంద్రం మేనేజర్ తుల్జా నాయక్ మాట్లాడుతూ... టీజీ ఐపాస్ ద్వారా పరిశ్రమలకు వేగంగా అనుమతులు జారీ చేసే ప్రక్రియను పరదర్శికంగా జిల్లాలో అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు (పిసిబి), హెచ్ఎండిఏ, డిటిసిపి, ఫ్యాక్టరీ ఇన్స్పెక్టర్ ఎక్సైజ్ శాఖ విద్యుత్ శాఖల అధికారులు పాల్గొన్నారు.



నవభారత్ జాతీయ తెలుగు దినపత్రిక

శనివారం 02 ఆగష్టు 2025

# సంపాదకీయం

## చరిత్రతో నరేంద్ర మోదీ పోటీ

నరేంద్ర మోదీ సదా ఒక పరిపూర్ణ ప్రదర్శనకారుడు. ఆయనకు ఒక వేదిక, ఒక మైక్ ఇవ్వండి. ఆయన ఉపన్యాసానికి సభికులు మంత్రముగ్ధులైపోతారు. మోదీ మాటలకు తరచు కరతాళ ధ్వనులు మిన్నంటుతాయి. ఆయన సభలలో సాధారణంగా కనిపించే దృశ్యమిది. ఈ వారం లోక్‌సభలో ప్రధాని మోదీ 102 నిమిషాల పాటు ప్రసంగించారు. కాంగ్రెస్‌పై కఠోర విమర్శలు గుప్పించారు. తన పాలనా ఘనతను చాటుకోవడం, కాంగ్రెస్‌పై దాడిచేయడం ఆయన ఎంతగానో ఇష్టపడే, ఆనందించే విషయాలు. లోక్‌సభలో ఆయన ప్రసంగం కొంచెం ఎక్కువగానే సాగింది. అయితే పార్లమెంటులో మోదీ ప్రసంగించడం చాలా చాలా అరుదు గనుక ఆయన సుదీర్ఘ ప్రసంగం పట్ల ఎవరూ అసంతృప్తి చెందలేదు. ఆపరేషన్ సిందూర్ సందర్భంలో ప్రభుత్వం వ్యవహరించిన తీరును తీవ్రంగా ఆక్షేపించిన వారిపై మోదీ నిర్దయగా తీవ్ర విమర్శలు చేశారు. విశేషమేమిటంటే ఆయన ప్రసంగంలో, సమస్త భారతీయులకు సుపరిచితమైన ఒక పేరు పదే పదే ప్రస్తావితమయింది. తన కంటే ముందు ప్రధానమంత్రిగా ఉన్న వారిలో ఒకరైన జవహర్ లాల్ నెహ్రూ గురించి మొత్తం 14 సార్లు పేర్కొన్నారు. ప్రతిసారీ దేశ పాలకుడుగా నెహ్రూ 'అపరాధాల'ను మోదీ ప్రస్తావించారు. మోదీ మనసులో నెహ్రూ పట్ల వ్యతిరేకత అంతగా ఎందుకు గూడుకట్టుకుపోయింది? ఆయన ఆలోచనలు నిరంతరం నెహ్రూ పట్ల ఒక తిరస్కారభావంతో ఎందుకు నిమగ్నమవుతున్నాయి? ఇందుకు కారణాలేమిటో చూద్దాం.

నెహ్రూ 1964లో కీర్తిశేషుడు అయ్యారు. మోదీ నవ యవ్వనంలో ఉన్న కాలమది. నెహ్రూ తరవాత, మోదీతో సహా 13 మంది భారత ప్రధానమంత్రి పదవిని అధిష్టించారు. ఇందిరాగాంధీ హయాంలో మోదీ రాజకీయాలలోకి వచ్చారు. 1975లో విద్యార్థి క్రియాశీలిగా ఎమర్జెన్సీ వ్యతిరేక పోరాటంలో పాల్గొనడం ద్వారా మోదీ రాజకీయ జీవితం ప్రారంభమయింది. ఏ ఒక్క ప్రధానమంత్రి వల్లనైనా మోదీ నష్టపోవడం జరిగి ఉంటే ఆ ప్రధాని ఇందిరే కావచ్చు. ఎందుకంటే మోదీతో సహా వందలాది రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ కార్యకర్తలను ఆమె అరెస్ట్ చేయించారు. అయినా ప్రధాని మోదీ హేళనకు గురయ్యే గత ప్రధానమంత్రులలో ఇందిర చాలా అరుదుగా ప్రస్తావితమవుతారు. ఆయన ఎప్పుడూ అపహసించేది జవహర్ లాల్ నెహ్రూనే. తొలుత ఒక విషయాన్ని నొక్కి వక్కాణించవలసి ఉన్నది. నెహ్రూ నిస్సందేహంగా నికార్సయిన లౌకికవాది. దేశ ప్రధానమంత్రిగా జాతి జీవనంలో లౌకిక విలువలు వర్ధిల్లేందుకు ఆయన అంకిత భావంతో కృషి చేశారు. భారత్ ఎట్టి పరిస్థితులలోను ఒక 'హిందూ రాష్ట్ర' లేదా ఒక 'హిందూ పాకిస్థాన్'గా పరిణమించకూడదని నెహ్రూ మనఃపూర్వకంగా విశ్వసించారు, ఆకాంక్షించారు. ఈ కారణంగానే ఆయన తరచు హిందుత్వ శక్తులతో ఘర్షించేవారు. భారతీయ సమాజంలో వారి ప్రభావాన్ని తగ్గించేందుకు, సామాజికంగా బహిష్కరించేందుకు ఆయన ఎన్నో విధాలుగా కృషి చేశారు. మహాత్మా గాంధీని హిందూ మత దురభిమాని ఒకడు హతమార్చడం నెహ్రూను కలచివేసింది. హిందూ మతతత్వ శక్తులను సవాల్ చేయాలని నెహ్రూ దృఢంగా సంకల్పించుకున్నారు. బహుళ మత సమాజంగా భారత్ వర్ధిల్లాలని ఆయన ప్రగాఢంగా ఆశించారు. హిందూ మతతత్వం తన రాజకీయ దృక్పథానికి పూర్తిగా విరుద్ధం గనుక ఆయన తుదకంటా దానిపై రాజీలేని పోరాటం చేశారు. మరి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌కు నెహ్రూ ప్రధాన 'శత్రువు' కావడంలో ఆశ్చర్యమేమీ లేదు సంఘీయులు ఆయన్ని సైద్ధాంతికంగాను, రాజకీయంగానూ తీవ్రంగా వ్యతిరేకించారు, విద్వేషించారు.ఆరెస్సెస్ సైద్ధాంతిక శిక్షణతో జీవితంలోకి ప్రవేశించిన వ్యక్తి నరేంద్ర మోదీ. సంఘ్‌ను, ఇతర హిందుత్వ సంస్థల ప్రభావాన్ని కట్టడి చేసేందుకు ప్రయత్నించిన నెహ్రూను ఆయన సదా ఒక దుష్ట స్వభావుడుగానే చూశారు. మోదీ రాజకీయ విశ్వాసాలను మౌలికంగా ప్రభావితం చేసిన వ్యక్తి, సంఘ్‌కు సుదీర్ఘకాలం సర్ సంఘ్ చాలక్‌గా ఉన్న, గురూజీగా సుప్రసిద్ధుడు అయిన ఎమ్ఎస్ గోల్వాల్కర్. 1940 నుంచి 1973 దాకా సంఘ్ అధినేతగా ఉన్న గోల్వాల్కర్ , నెహ్రూను తన ప్రధాన ప్రత్యర్థిగా పరిగణించారు. ప్రథమ ప్రధానమంత్రి పట్ల గోల్వాల్కర్‌కు అటువంటి అభిప్రాయం ఉన్నప్పుడు ఆయన ప్రచండ శిష్యుడైన మోదీ, నెహ్రూను వ్యతిరేకించడంలో ఎందుకు వెనుకబడి ఉంటారు?నెహ్రూ పట్ల మోదీ తీవ్ర వ్యతిరేకతకు రెండో కారణం కాంగ్రెస్ పార్టీ తీరుతెన్నులే. నెహ్రూ మరణానంతరం కాంగ్రెస్ పార్టీ ఆయన్ని ఒక దైవాంశ సంభూతుడుగా ఆరాధించింది. స్వతంత్ర భారతదేశానికి నెహ్రూ ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన నాయకుడు అన్న వాస్తవాన్ని అలక్ష్యం చేసింది. ప్రధానమంత్రిగా 17 ఏళ్ల పాలనలో నెహ్రూ సాఫల్య వైఫల్యాలపై నిష్పాక్షిక చర్చను ప్రోత్సహించలేదు. నెహ్రూ సామ్యవాద విధానాలపై విమర్శలను సహించలేదు. ఆయన అనుసరించిన కశ్మీర్, చైనా విధానాలు సరైనవేనని సమర్థించింది. భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత నెహ్రూ విధానాల ప్రభావాన్ని, చారిత్రక వారసత్వాన్ని రూపుమాపేందుకు అనేక విధాలుగా ప్రయత్నిస్తూ వస్తోంది. ఇది మూడో వివాదాస్పద విషయాన్ని ప్రస్తావించడాన్ని అనివార్యం చేస్తుంది. దేశ రాజకీయాలలో నెహ్రూ %-% గాంధీ కుటుంబ ఆధిపత్యమే ఆ అంశం. నెహ్రూ అనంతర కాంగ్రెస్ పార్టీ ప్రస్థానం వంశపారంపర్య రాజకీయాల ప్రాబల్యంతో ప్రధానంగా ప్రభావితమయింది. కాంగ్రెస్‌ను ఒక కుటుంబ జాగీరుగా మార్చి వేసింది ఇందిరాగాంధీయే అయినప్పటికీ 'వంశ పారంపర్య' రాజకీయాలకు ఆద్యుడుగా నెహ్రూను తప్పుపడుతున్నారు. ప్రధానమంత్రి పదవిలో ఆయన వారసుడుగా లాల్ బహదూర్ శాస్త్రి ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికయ్యారన్న వాస్తవాన్ని నెహ్రూను విమర్శిస్తున్నవారు విస్మరిస్తున్నారు. 'నెహ్రూ వారసుల చర్యలు ఆయన పేరు ప్రతిష్ఠలకు తీరని నష్టాన్ని కలిగించాయని' చరిత్రకారుడు రామచంద్ర గుహ అన్నారు. ఇది పూర్తిగా నిజం.

నెహ్రూ పట్ల మోదీ వ్యతిరేకతకు కారణమైన మరో ప్రధాన విషయాన్ని పేర్కొంటాను. నరేంద్ర మోదీ అసాధారణంగా ఆకట్టుకునే వ్యక్తి అనడంలో ఎవరికీ రెండో అభిప్రాయం లేదు. మోదీ గత ఏడాది తనను తాను 'జైవికంగా జన్మించని అవతారపురుషుడు'గా అభివర్ణించుకున్నారు. అటువంటి తనకు, భారతదేశ మహోన్నత ప్రధానమంత్రిగా గుర్తింపు పొందాలన్న తన ఆకాంక్షకు మధ్య అడ్డుగా ఉన్న ఏకైక వ్యక్తి నెహ్రూయే అని మోదీ భావిస్తున్నారు. భారత ప్రధానమంత్రి పదవిలో సుదీర్ఘకాలం కొనసాగిన నేతగా మోదీ ఇటీవలే ఇందిరాగాంధీ రికార్డును అధిగమించారు. ఇప్పుడు తనకు, శాశ్వత ప్రభావదాయక గణాంక మైలురాయికి మధ్య నెహ్రూ మాత్రమే అడ్డుగా ఉన్నారు. అయితే ఇది కేవలం ఒక రికార్డు బద్దలుగొట్టే అంకెల క్రీడ కాదు. నెహ్రూవియన్ భారత్ భావనను పూర్తిగా విడనాడి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రబోధాల ప్రాతిపదికన ఒక 'కొత్త' భారతదేశాన్ని నిర్మిస్తున్న ప్రప్రథమ ప్రధానమంత్రిని తానేనన్న భావన తన అనుయాయుల మనసుల్లో సుస్థిరంగా నెలకొల్పేందుకు నెహ్రూపై తన దృష్టిని నిరంతరాయంగా కేంద్రీకరించవలసిన అవసరం మోదీకి ఉన్నది. ఒక పురాతన నాగరికత వైభవాన్ని, ప్రాచీన హిందూ మత గ్రంథాల స్ఫూర్తిని ఆరెస్సెస్ కీర్తిస్తుండగా వైజ్ఞానిక దృక్పథం, నవీన సాంకేతికతల ఆలంబనతో ఒక ఆధునిక సమాజాన్ని నిర్మించేందుకు నెహ్రూ కృషి చేశారు. భారత్ భావనపై ప్రభావశీల నెహ్రూవియన్ ఏకస్వామ్యాన్ని బద్దలు గొట్టేందుకు నెహ్రూ కీర్తికాయాన్ని కూల్చివేయాల్సిన అవసరం మోదీకి ఉన్నది. అందుకు ఏకైక మార్గం విదేశాంగ విధానం నుంచి దేశీయ వ్యవహారాల దాకా నెహ్రూ తీసుకున్న ప్రతి నిర్ణయాన్ని తీవ్రంగా విమర్శించడమే. వ్యక్తిగా, పాలకుడుగా నెహ్రూ లోపాలను ఎత్తి చూపడం ద్వారా చరిత్రలో ఆయన సమున్నత స్థానాన్ని తక్కువ స్థాయికి కుదించివేయడమే ప్రధాని మోదీ ప్రధానలక్ష్యంగా ఉన్నది. ఈ లక్ష్య సాధనలో మోదీ, ఆయన మద్దతుదారులు ఒక మౌలిక తప్పు చేస్తున్నారు: అర్ధ సత్యాలు, అబద్ధాలతో నెహ్రూ ఘనతను కళంకితం చేయడానికి ఎంతగా ప్రయత్నిస్తున్నారో అంతకంటే మరెంతో ఎక్కువగా ఆయన శతాధిక కోట్ల భారతీయుల మనసుల్లో సజీవంగా వెలుగొందుతున్నారు. తాజా కలం: ఉన్నత పదవుల్లో ఉన్న నాయకులు 75 సంవత్సరాల వయస్సు వచ్చిన తరువాత విధిగా పదవీ బాధ్యతల నుంచి వైదొలగాలన్న సంచలనాత్మక ప్రతిపాదనపై ఇటీవల తీవ్ర చర్చ జరుగుతున్న సమయంలో 'పదవి నుంచి వైదొలిగే విషయాన్ని ప్రధాని మోదీ పరిశీలనలోకి తీసుకుంటారా?' అని బీజేపీ నాయకుడు ఒకరిని ప్రశ్నించాను. 'కనీసం 2031 దాకా మోదీ అటువంటి ఆలోచన చేయరు' అని ఆ నేత బదులిచ్చారు. కారణమేమిటని ప్రశ్నించగా 'భారత ప్రధానమంత్రిగా సుదీర్ఘకాలం కొనసాగడంలో నెహ్రూ రికార్డును మోదీ ఆ ఏడాది అధిగమిస్తారని' ఆ నాయకుడు వివరించారు.

## డబల్ బెడ్ రూమ్స్‌లోని ప్రభుత్వ పాఠశాలలను ఒకసారి సందర్శించాలి

**నవభారత్ సిద్దిపేట నియోజకవర్గ ప్రతినిధి ఆగస్టు 01**

డబల్ బెడ్ రూమ్స్ లోని ప్రభుత్వ పాఠశాలలను ఒకసారి సందర్శించాలని కలెక్టరేట్ ఏవో గారికి వినతి పత్రం అందజేసిన యూఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు గుడికందుల రవి.భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యుఎస్ఎఫ్ఐ) సిద్దిపేట జిల్లా అధ్యక్షులు గుడిగందుల రవి గారు సిద్దిపేట జిల్లా కేంద్రంలోని నర్సాపురం గ్రామ పరిధిలో నూతనంగా నిర్మించిన డబల్ బెడ్రూంలలో నడుస్తున్న ప్రభుత్వ ప్రైమరీ, ఉర్దూ మరియు హైస్కూల్లను ఒకసారి కలెక్టర్ గారు సందర్శించాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏవో అబ్దుల్ రెహమాన్ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడున్నర సంవత్సరాల నుంచి ప్రజల కోసం నిర్మించిన డబల్ బెడ్రూం గదులలో ప్రభుత్వ ప్రైమరీ, ఉర్దూ మరియు హైస్కూలను నడుపుతున్నారు. విద్యార్థులు డబుల్ బెడ్ రూమ్ హాళ్లలో నిర్మించిన మరుగుదొడ్డి నిర్మాణం ప్రక్కనే కూర్చుని పాఠాలు వింటున్నారు. అక్కడ చదువుతున్న విద్యార్థుల సంఖ్యకు తగినట్టు కనీసం కూర్చోవడానికి కూడా సరిపడా స్థలం లేక విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు. గతంలో ఈ సమస్యల కోసం పరిష్కారానికై మండల మరియు జిల్లా విద్యాధికారులకు వినతి పత్రాలు అందజేసినా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టు సమస్యలు అలానే ఉన్నాయి. వాటితోపాటు ఇప్పుడు కొత్తగా కొంతమంది బయట వ్యక్తులు వచ్చి పాఠశాలకు కేటాయించిన డబల్ బెడ్రూంలో గత ఎండాకాలం నుండి నివసిస్తున్నారు. ప్రభుత్వ అధికారుల నుండి ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో అక్కడ ఉన్నటువంటి ఉపాధ్యాయులు రెండు తరగతుల విద్యార్థులను ఒకటే గదిలో కూర్చుండబెట్టి చదువు చెప్తున్నారు . దీనివల్ల విద్యార్థులకు చదువుకోవడం పక్కనబెడితే కనీసం పాఠాలు చెప్పడానికి కూడా వీలులేని దుస్థితి ఏర్పడింది. కాబట్టి సిద్దిపేట జిల్లా కలెక్టర్ గారు ఒకసారి ఈ పాఠశాలను సందర్శించి ఇక్కడ తిష్ట వేసిన సమస్యలకు ఒక పరిష్కారం చూపాలని కోరారుద. ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ సిద్దిపేట నాయకులు అయాజ్, అనిరుద్, ప్రకాష్, పాల్గొన్నారు...



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

### చేసిన మార్కెట్ కమిటీ ఛైర్మెన్ అంకతి సత్యం

**నవభారత్ నిడనూరు ఆగస్టు 1**

నల్గొండ జిల్లా నిడమనూరు మార్కెట్ ఆఫీస్ లో 15 మంది లబ్ధిదారులకు 4,12,000 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం, బంటు వారి గూడెం గ్రామానికి చెందిన గుండెబోయిన శ్రీరాములు (52000), వేంపాడు గ్రామానికి చెందిన లింగంపల్లి మంగమ్మ (15,000) సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఆనంతరం వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ విజయ్ కుమార్ గౌడ్, పోలె రవి,చెరక శ్రీను, మెరుగుశ్రీను,రాజు,సుజయ్,శంకర్,బోల్లెపల్లి రమేష్ , తదితరులు పాల్గొన్నారు.



## స్పోర్ట్స్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ తరగతుల వసతులను పరిశీలించుట

**హనుమకొండ జిల్లా ప్రతి నిధి నవభారత్ ఆగస్టు 01**

గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధి లోని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం హనుమకొండ జిల్లా లోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం లో తాత్కాలికంగా ఏర్పాటు చేయనున్న స్పోర్ట్స్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ తరగతుల వసతులను శు క్రవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు, నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, బల్దియా కమిషనర్ చౌహాన్ బాజ్ పాయ్ పరిశీలించారు.ఆయా శాఖల అధికారుల తో కలిసి స్టేడియం లో ఉన్న బాలుర, బాలికల వసతి గృహాలను పరిశీలించారు.రాష్ట్రం లో అంతర్జాతీయ ప్రమాణాల తో హైదరాబాద్ లో ని హకీంపేట లో మాత్రమే ఉన్నదని, అంతే హంగుల తో కూడిన రెండో క్రీడా పాఠశాల ఏర్పాటు ప్రభుత్వం సన్నద్ధంగా ఉన్న క్రమం లో స్థానికంగా ఉన్న శాసన సభ్యులు,అధికారులు అందరూ కలిసి ముందుకు వెళ్తామని అన్నారు.మొదటి దఫా క్రీడా పాఠశాల తరగతుల ఏర్పాటు కు విద్యార్థుల కు కావాల్సిన సౌకర్యాలు, వసతులు పట్ల కచ్చితమైన ప్రణాళికల్ని అమలు చేస్తున్నామని తెలిపారు.



## పెద్దమ్మ గడ్డ పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని అకస్మాత్తుగా తనిఖీ చేసిన డాక్టర్ ఏ అప్పయ్య డిఎంహెచ్ ఓ

**హనుమకొండ జిల్లా ప్రతినిధి నవభారత్ ఆగస్టు 01**

హనుమకొండ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య ఆకస్మికంగా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పెద్దమ్మ గడ్డను సందర్శించడం జరిగినది.పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లో ఉన్నటువంటి ప్రాంతాల లో డ్రైడే కార్యక్రమం జరుగుతున్న తీరును, ఎ ఎన్ సి నమోదు, ఎన్ సి డి రీ స్క్రీనింగ్, ఫీవర్ సర్వే జరుగుతున్న తీరు, తల్లి పాల వారోత్సవాల సందర్భంగా తల్లి పాల ప్రాముఖ్యత పై అవగాహన కలిగించాలని అంగన్వాడి కార్యకర్తలు కలిసి సమిష్టిగా కార్యక్రమాల్లో పాల్గొనాలని, సమయపాలన పాటించాలన్నారు.ల్యాబ్ ఫార్మసీలను పరిశీలించడం జరిగినది. ఈ కార్యక్రమం లో డాక్టర్ సంజయ్, డిస్టిక్ ప్రోగ్రాం మేనేజర్ రుక్ముద్దేన్, ఎన్ యు హెచ్ఎం కన్సల్టెంట్ ఆర్ వినోద్ కుమార్, సిస్టర్ లు ,హెల్త్ అసిస్టెంట్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.



## ఈ చాలన్ కేసులు పెండింగ్ ఉన్న వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్, ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్



**నవభారత్ సిద్దిపేట నియోజకవర్గ ప్రతినిధి ఆగస్టు 01**

రాజీవ్ రహదారి పొన్నాల వై జంక్షన్ వద్ద సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ విజయ్ భాస్కర్, ట్రాఫిక్ సిబ్బందితో కలిసి రాజీవ్ రహదారి పొన్నాల వై జంక్షన్ వద్ద ఈ చాలన్ పెండింగ్ ఉన్న వాహనాల గురించి తనిఖీ నిర్వహించగా గత కొన్ని రోజుల నుండి ఈ చాలన్ కేసులు ఓవర్ స్పీడ్, విత్ఔట్ సీట్ బెల్ట్, విత్ఔట్ సీట్ హెల్మెట్, త్రిబుల్ రైడింగ్. పెండింగ్ ఉన్న వాహనాలు గురించి స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. లి(450) వాహనాలపై, పెండింగ్ ఉన్న ఈ చాలన్ కేసులు గుర్తించి,వాహనాల యజమానులుతో పేటీఎం, ఈ చాలన్ ఆన్లైన్ యాప్ ద్వారా జరిమానా కట్టించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపి సుమన్ కుమార్ మాట్లాడుతూలి తరచుగా ఈ చాలన్ పెండింగ్ ఉన్న వాహనాల గురించి స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని తెలిపారు.3 కానీ అంతకంటే ఎక్కువ ఈ చాలన్ పెండింగ్ ఉన్న వాహనదారులు వారి ఫోన్ నెంబర్లకు మెసేజ్ వస్తుంది. అది చూసుకొని వెంటనే పేటీఎం/ మీసేవ/ ఫోన్ పే, ఈ చాలన్ ఆన్లైన్ యాప్ ద్వారా, బ్యాంకు ద్వారా ఆన్ లైన్ లో జరిమానా చెల్లించాలని సూచించారు. మోటార్ సైకిల్ వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలని, కారు డ్రైవర్లు సీట్ బెల్ట్ ధరించి నడపాలని, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించే క్షేమంగా గమ్య స్థానాలకు చేరుకోవాలని సూచించారు. ప్రమాదాల నివారణ గురించి అధిక వేగంగా మరియు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించకుండా వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.

## వ్యాపారాలకు ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరి: హాలియా మున్సిపల్ కమిషనర్ రామ దుర్గారెడ్డి

**నవభారత్ హాలియా ఆగస్టు 1**

హాలియా మున్సిపాలిటీలోని వ్యాపారస్తులందరూ ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని హాలియా మున్సిపల్ కమిషనర్ రామదుర్గా రెడ్డి అన్నారు. ఈ సందర్భంంగా వారు మాట్లాడుతూ పట్టణం లో వ్యాపార ట్రేడ్ లైసెన్స్ లేనివారిని గుర్తించడం జరిగిందన్నారు. లైసెన్స్ లేనివారు తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోవాలని కోరారు.గతం లో ట్రెడ్ లైసెన్స్ తీసుకున్నవారు రెన్యూవల్ చేయించుకోవాలని కోరారు.లైసెన్స్ పొందకుండా వ్యాపారం చేస్తున్న వారిపై మున్సిపల్ యాక్ట్ ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు.



## గొర్రెలలో వ్యాధి నివారణకు టీకాలు వేయించడమే ప్రధానం

**గొర్రెలలో వ్యాధి నివారణకు టీకాలు వేయించడమే ప్రధానం - పి ప్రావిణ్య, జిల్లా కలెక్టర్.**

**- గొర్రెలకు ఉచితంగా నీలి నాలుక వ్యాధి నివారణ టీకాలు.**

**- నీలి నాలుక వ్యాధితో గొర్ల కాపరులకు తీవ్ర నష్టం. - ఉచిత వ్యాధి నివారణ టీకాల ను గొర్రెల కాపరులువినియోగించుకోవాలి.**

**- ముందస్తు చర్యలే గొర్రెల ప్రాణాలను కాపాడుతాయని వ్యాధుల నివారణకి టీకాలు ప్రధాన సాధనమని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య.**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవభారత్ ఆగస్టు 1...**


సంగారెడ్డి మండల పరిధిలోని తాళ్లపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన గొర్రెలకు నీలి నాలుక వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... గొర్రెలలో వచ్చే నీలి నాలుక వ్యాధి వల్ల గొర్రెలకాపరులు తీవ్రంగా నష్టపోతున్నారని గొర్రెల లో నీలి నాలుక వ్యాధి వ్యాప్తి చెందకుండా ఉండడం కోసం ప్రభుత్వం గొర్రెలకు కు ఉచితంగా నీలి నాలుక వ్యాధి నివారణ టీకాలు వేస్తున్నదని గొర్రెల పెంపకం దారులకు సూచించారు. నీలి నాలుక వ్యాధి వైరస్ వల్ల వ్యాప్తి చెందుతుందన్నారు. ఈ వ్యాధి సోకిన గొర్రెలకు జ్వరం రావడం నోరు వాచి నీరు వదలడం లాంటి లక్షణాలతో గొర్రెలు చివరికి మరణించడంతో గొర్రెల పెంపకం దారులు తీవ్రంగానష్టపోతున్నారని అలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ఉండడం కోసం ప్రభుత్వం గొర్రెలకు నీలి నాలుక వ్యాధి నివారణ టీకాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ఉచిత టీకాల పంపిణీ కార్యక్రమాన్ని గొర్రెల పెంపకం దారులు వినియోగించుకోవాలన్నారు. సకాలంలో తమ గొర్రెలకు నీలి నాలుక వ్యాధి టీకాలు వేయించడం వల్ల వ్యాధి నుండి తమ గొర్రెలకు రక్షణ కల్పించే అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా తాళ్లపల్లి గ్రామంలో పదిమంది గొర్రెల కాపరులకు చెందిన 900 గొర్రెలకు నీలి నాలుక వ్యాధి నివారణ టీకాలు వేయించాలని అధికారులకు సూచించారు. గొర్రెల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారిణి వసంతకుమారి, పశు వైద్య శాఖ సహాయ సంచాలకులు, వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.





నవభారత్
శనివారం 02 ఆగష్టు 2025

# నాగార్జున సాగర్ నియోజకవర్గంలో జయవిరుడి పాలన పై ప్రశంసల జల్లు



**నవభారత్ హాలియా ఆగస్టు 1**

నాగార్జున సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కూందురు జైవీర్ రెడ్డి 2023 సంవత్సరం లో జరిగిన శాసన సభ ఎన్నికలలో ప్రత్యర్థి నోముల భగత్ పై 55,848 ఓట్ల మెజార్టీ తో 59.3 శాతం ఓటింగ్ షేర్ తో విజయం సాధించారు.తండ్రి జానారెడ్డి మార్గదర్శకత్వం లో ముందుకు వెళ్తూ నాగార్జున సాగర్ నియోజకవర్గ అభివృద్ధికి 6,925 కోట్ల మౌలిక వసతుల కల్పన రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి పై జనం లో ఆశ.ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి కి క్యాడర్ సపోర్ట్ యువ నాయకుడు తండ్రి వరసత్వం తండ్రి అనుభవాలను ఉపయోగించుకుంటు మొదటి సారి ఎమ్మెల్యే గా శాసన సభలో అడుగుట్టాడు. రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తాడు అన్న జనం ఆశ. లీడర్ షిప్ పై సంతృప్తి తండ్రి జానారెడ్డి మార్గదర్శకత్వంలో అభివృద్ధి పనులు.

**ప్రజల లో ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి పాలన పై ప్లస్ పాయింట్స్ :**

పలు గ్రామాలలో సీసీ రోడ్ల శంకుస్థాన, సీఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణి, సైడ్ డ్రైనేజిల శంకుస్థాపణలు,అర్హులైన ప్రతి పేద వాడికి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం,పలు గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించడం,గత ప్రభుత్వం పెండింగ్ పనులను పూర్తి చేసేలా దృష్టి సరించారు.ఆరు మండలాల లో కరెంట్ సరఫరా కి ఇబ్బంది పడకుండా ట్రాన్సఫార్మర్స్ బిగింపు, గృహ వినియోగదరులకు, రైతంగానికి గాను విద్యుత్ ఆధునికరణ కోసం 12 కోట్ల రూపాయల ఖర్చుతో కొత్త సబ్ స్టేషన్ లు మంజూరు,పేద ప్రజల వైద్య సేవలకు నీడుమానూరు మండలం లో నూతన ప్రైమరి హాస్పిటల్ భవనం,భూ సమస్యల పరిష్కారానికి చొరవ తిరుమగిరి సాగర్ మండలం పరిధిలో భూ భారతి పైలెట్ ప్రాజెక్ట్ ధ్వారా గిరిజన రైతులకు పరిష్కారం చూపించే మార్గం,అర్హులందరికి పోడు పట్టాలు ఇచ్చేలా చొరవ పోడు భూముల్లో వ్యవసాయం చేసే రైతులకి పట్టాలు ఇప్పించే చొరవ,తిరుమలగిరి సాగర్ మండలం లో కస్తూరుభా గాంధీ పాఠశాల ప్రారంభం, నూతన ప్రైమరి హెల్త్ సెంటర్ మంజూరు దిశగా అడుగులు,నాగార్జున సాగర్ నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి నుంచి కోరుకుంటున్న అభివృద్ధి నెల్లికల్ లిఫ్ట్ పనులు త్వరగా పూర్తి చేసి రైతులకు వ్యవసాయానికి నీరు అందించాలి.రైతులకి షెడ్యూల్ ప్రకారం కరెంట్ సరఫరా చేయాలి.సెగ్మెంట్ లో మంచినీటి సరఫరా చేసే విధంగా చర్యలు చేపట్టాలి.తాండల్లో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలి .గుర్రంపుడు బస్టాండ్ నూతన నిర్మాణం చేపట్టాలి.ప్రజలు కోరుకుంటున్నారు.ప్రజా సేవకుడు అభివృద్ధి ప్రధాత పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేసే యువ నాయకుడు



ఎమ్మెల్యే కూందురు జైవీర్ రెడ్డి పాలన పై ప్రముఖ న్యూస్ ఛానల్ చేసిన సర్వే లో ఎమ్మెల్యే కూందురు జైవీర్ రెడ్డి పాలన భేష్ అంటూ నియోజకవర్గ ప్రజలు ప్రశంసల జల్లు కురిపించారు.ఇందిరమ్మ ప్రభుత్వం లో వారు నియోజకవర్గానికి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలలో మంచి పేరు తీసుకొచ్చాయి.పేద వాడికి అండగా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతు నియోజకవర్గం లో ప్రతి గ్రామ గ్రామాన తిరుగుతూ ప్రజల బాగోగులు తెలుసు కుంటూ ప్రజల మనసుని చొరగొన్న యువ నాయకుడు ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి నిలిచారు. ఇదే బాటలో నాగార్జున సాగర్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేయాలనీ ప్రజలు కోరుకుంటున్నారు.

# కొమ్మాయిగూడెం గ్రామ సమస్యలు పరిష్కరించాలి-సిపిఎం



**రామన్నపేట ఆగస్టు 01 నవభారత్**

కొమ్మాయిగూడెం గ్రామంలో తీవ్రంగా నెలకొన్న మంచిరు, కుక్కలు, కోతుల బెడద సమస్య నుండి ప్రజలను కాపాడాలని,వెంటనే అధికారులు చొరవ చూపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య అన్నారు. సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల కోసం ఇంటింటి సర్వే కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో ప్రజల సంఖ్య కనుగుణంగా సరిపడ మంచినీటి బోర్లు లేక ప్రజల తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.కుక్కల సమస్య తీవ్రంగా పేరుకుపోయి పశువులను మనుషులను గాయాల పాలు చేస్తున్నాయని అన్నారు. ప్రత్యేక అధికారులు అందుబాటులో ఉండకపోవడంతో ప్రజా పాలన గాడిదప్పిందని గ్రామాల్లో సమస్యలు తీవ్రంగా పేరుకుపోయానని వాపోయారు. కోతులు ఇండ్లలో పెట్టిన ఆహార పదార్థాలను, పండ్ల చెట్లను ధ్వంసం చేస్తున్నాయని వెంటనే సమస్య పరిష్కారం కోసం అధికారులు చొరవ చూపాలని లేనిపక్షంలో గ్రామస్తులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శ శానగొండ వెంకటేశ్వర్లు, గ్రామ శాఖ నాయకులు ఎర్ర కాటమయ్య, పొట్లచెర్వు నాగయ్య, శానగొండ రాము, జల్లెల మల్లేశం, ఆకిటి శ్రీను,మల్లేశం, మచ్చ నరేష్ బాత్క మారయ్య,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఇస్కిళ్ల ప్రాథమికోన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా విద్యాశాఖాధికారి



**రామన్నపేట ఆగస్టు 01 నవభారత్**

శుక్రవారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖాధికారి కె.సత్యనారాయణ రామన్నపేట మండలం లోని ఇస్కిళ్ల ప్రాథమికోన్నత పాఠశాల ను ఆకస్మిక తనిఖీ చేసి అన్ని తరగతి గదులలో ఉపాధ్యాయుల బోధన , పిల్లల సామర్థ్యాలను, బేస్ లైన్ టెస్ట్ ఫలితాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు.పాఠశాలలోని కంప్యూటర్ ల్యాబ్ లో వెనుకబడిన స్టూడెంట్స్ కు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ క్లాసెస్ ను వెంటనే ప్రారంభించాలని, పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతులను ప్రారంభించాలని, విద్యార్థులలో అభ్యసన ఫలితాలు మెరుగుపడేల ఉపాధ్యాయులు కృషి చేయాలని, వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులను పాఠశాల పనివేళల అనంతరం బోధించాలని కోరారు. చివరగా పాఠశాల లోని అన్ని రకాల రిజిస్టర్స్, రిపోర్ట్స్ ను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు.

# పిట్టల శ్రీనివాస్ ఆశయాలు సాధిద్దాం

**-ఘనంగా సిపిఎం నాయకుడి ప్రధమ వర్ధంతి కార్యక్రమం**

**-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య**



**రామన్నపేట ఆగస్టు 01 నవభారత్**

రామన్నపేట మండలంలో ప్రజా సమస్యలపై సిపిఎం చేసే పోరాటాల్లో పిట్టల శ్రీనివాస్ వన్నెతెగ్గని పాత్ర వహించారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం అన్నారు. సిపిఎం మాజీ మండల కమిటీ సభ్యుడు పిట్టల శ్రీనివాస్ ప్రథమ వర్ధంతి సందర్భంగా నాయకులు, కుటుంబ సభ్యులతో కలిసి స్మారక స్థూపం వద్ద నివాళులర్పించి అనంతరం సుభాష్ సెంటర్లో చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డివైఎఫ్ఐ నాయకుడిగా ఎదిగి మండలంలో సిపిఎం చేసే అనేక ప్రజా పోరాటాల్లో ముందుండి నడిచాడని అన్నారు. క్రమశిక్షణ, కార్యదీక్షతో నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు కార్యకర్తగా చివరిదాకా నమ్మిన సిద్ధాంతం కోసం పని చేశాడన్నారు. టైలర్ వృత్తి చేస్తూ టైలర్ల సమస్యపై అనేక కార్యక్రమాలు నిర్వహించి వ్యవసాయ కార్మికులు,మత్స్య కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాడన్నారు. పిట్టల శ్రీనివాస్ లేని లోటు ప్రజాతంత్ర్య పోరాటాల్లో కనబడుతుందని తన ఆశయ సాధన కోసం సిపిఎం కార్యకర్తలు కంకణబద్దులై కదలాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు, మత్స్య సొసైటీ అధ్యక్షుడు కందుల హనుమంతు, జిల్లా కమిటీ సభ్యుడు వనం ఉపేందర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్, మండల కమిటీ సభ్యులు బావండ్లపల్లి బాలరాజు, గాదె నరేందర్,గొరిగే సోములు,పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, నాగటి ఉపేందర్,ఎండి రషీద్, తొలుపునూరి శ్రీనివాస్, వేముల సైదులు, మేడి గణేష్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివకుమార్, నీల అయిలయ్య, పాల్వంచ జగతయ్య, పల్లె సత్యం,పులి బిక్షం, గొరిగే మల్లేష్,మెట్టు శ్రవణ్, శానగొండ రాము,రసాల రమేష్, శానకొండ వెంకటేశ్వర్లు, గుండాల ప్రసాద్, కుటుంబ సభ్యులు పిట్టల పద్మ మల్లేశం,దేవసరి శ్వేత రాజు తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతులు పోలీస్ లకు మరింత బాధ్యతను పెంచుతాయి

**-పదోన్నతులు జీవన శైలిని మార్చే విధంగా ఉత్సాహాన్ని కలిగిస్తాయి.**

**-నిజాయితీగా ప్రజలకు సేవలు అందించాలి.**

**-పోలీస్ కమీషనర్ బి అనురాధ.**





**నవభారత్ సిద్దిపేట ఆగష్టు 01.**

ఏఎస్ఐ నుండి ఎస్ఐలుగా ప్రమోషన్ పొందిన ఎన్. ఉమేష్, హెడ్ కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐ ప్రమోషన్ పొందిన జీ. సదయ్య లను పోలీస్ కమిషనర్ బి.అనురాధ అభినందించారు.1 ఎన్. ఉమేష్, ఏఎస్ఐ నుండి ఎస్ఐ ప్రమోషన్, పోలీస్ స్టేషన్ సిద్దిపేట ట్రాఫిక్.2 జి. సదయ్య, హెడ్ కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐ ప్రమోషన్, పోలీస్ స్టేషన్ హుస్నాబాద్. పదోన్నతులు పొందిన ఎస్ఐ, ఏఎస్ఐ శుక్రవారం మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ ని కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు, ప్రమోషన్ పొందిన ఎస్ఐ ఏఎస్ఐ లను అభినందించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. పోలీస్ శాఖలో పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతాయని అన్నారు. పదోన్నతులు పొందిన పోలీస్ సిబ్బంది రెట్టింపు ఉత్సాహంతో ప్రజలకు సేవలు అందించాలని కోరారు. పోలీసు శాఖలో క్రమశిక్షణతో బాధ్యతగా విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించే ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు, గౌరవ మర్యాదలు లభిస్తాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, రాష్ట్ర పోలీసు సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తాను మరణిస్తూ, ఆరుగురికి పునర్జన్మ , అవయవ దానంపై అవగాహన సంస్మరణ సభ



**వరంగల్ జిల్లా ప్రతినిధి నవభారత్ ఆగస్టు 01**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళ పల్లి మండలం. ఆకినపలి నివాసి బండి కిరణ్ (34) బీపీ పెరిగి కింద పడి తలకు గాయంనకు గురి కాగా చికిత్స నిమిత్తం హైదరాబాద్ ప్రయివేట్ ఆస్సుపత్రి లో చేరి,చికిత్స పొందుతూ బ్రెయిన్ డెత్ కాగా పుట్టడు దుఃఖము లో ఉన్న తల్లి దండ్రులు సుదర్శన్ గౌడ్ తల్లి ని జీవన్ దాన్ ప్రభుత్వ సంస్థ వైద్యులు, సిబ్బంది, కౌన్సిలింగ్ చేసి అభాగ్యుల రక్షణ నిమిత్తం అవయవ దానం చేయండి అని కోరగా మృతుని కాలేయము, రెండు కిడ్నీలు ఊపిరితిత్తులు, దానం చేయడం తో 6 ఆరుగురికి పునర్జన్మ నిచ్చినవాడైనాడు శుక్రవారం 10 వ రోజు దశ దిన కార్య క్రమం సందర్భంగా తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ ఆధ్వర్యం లో వారి ఇంటి యందు సంస్మరణ సభ నిర్వహించి ఆరుగురు అభాగ్యుల కు ప్రాణం పోసిన మృతుడి ఆత్మశాంతికై అందరం మౌనం పాటించి, శ్రద్ధాంజలి నివాళులు అర్పించి, జోహార్లు చెప్పడం జరిగినది.అవయవ దాన త్యాగం చేసిన కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపి,శాలువా.తో సత్కరించి, అవయవ దాన అభినందన పత్రం ఇవ్వనైనది. ఈ కార్యక్రమం లో బంధుమిత్రుల కు అవయవ దానం పై అవగహన కల్పించనైనది. ఈ కార్యక్రమం లో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పెల్లి ఉపేందర్ రెడ్డి ,ఉపాధ్యక్షులు మునగాల పద్మ, వరంగల్ జిల్లా అధ్యక్షులు కోన్ రెడ్డి మల్లారెడ్డి, హన్మకొండ జిల్లా అద్యక్షులు పరికిపండ్ల వేణు , భూపాల్ పల్లి జిల్లా అధ్యక్షులు చంద్రమౌళి, కామెడీ సతీష్ రెడ్డి రాష్ట్ర బాధ్యులు పాల్గొన్నారు.

# పరిశ్రమల కోసం రైతుల నుండి బలవంత భూసేకరణ చేయోద్దు..

**-2013 భూ సేకరణ చట్టం ప్రకారం రైతులకు పరిహారం ఇవ్వాలి..**

**-పరిశ్రమలో స్థానిక యువకులకు ఉద్యోగాలు ఇవ్వాలి..**

**-కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేల రూపాయలు పెంచాలి...**

**-సిపిఎం పార్టీ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్...**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవభారత్ ఆగస్టు 1..**

కొండాపూర్ మండలంలోని మహందాపూర్ గ్రామంలో పర్యటించారు.. అందులో భాగంగా మాట్లాడుతూ మాందాపూర్ లో గల సర్వే నెంబర్ 22 సుమారు 300 ఎకరాల భూమిని గత దశాబ్దాల కాలంగా సాగు చేసుకుని గడుపుతున్నారు. అట్లాంటి రైతుల భూమిని బడా కంపెనీలకు అప్పజెప్పే ప్రయత్నం చేస్తుందని అట్ల గనుక భూములు ఇవ్వవలసి వస్తే 2013 చట్ట ప్రకారం పరిహారం ఇవ్వాలి.. ప్రతి కుటుంబానికి ఒక ఉద్యోగం ఇవ్వాలి రైతుల ఒప్పందంతో భూములు తీసుకోవాలి ప్రభుత్వాలు ఇష్టం వచ్చినట్టు భూములు తీసుకుంటే ఊరుకునేది లేదని అన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో వృద్ధప్య వితంతు పెన్షన్లు రూ.2016/- ఉన్న 4016/- చేస్తామని, వికలాంగుల పెన్షన్ 3016/- నుండి రూ.6016/- ఇస్తామని ఎన్నికలలో వాగ్దానాలు చేశారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్కీమ్ వర్కర్లుకు, కాంట్రాక్ట్ కార్మికులకు గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు పెంచాలని డిమాండ్ చేశారు.. కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కే రాజయ్య మండల కమిటీ సభ్యులు బాబురావు శాఖ కార్యదర్శి సుధాకర్ అమృతమ్మ రమేష్ సంజీవులు మాజీ సర్పంచ్ శ్రీశైలం విక్రం రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కూలీలను కూడగట్టి పోరాటం నడిపిన యోధుడు కాచం కృష్ణమూర్తి

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జల్లెల పెంటయ్య**



**రామన్నపేట ఆగస్టు 01 నవభారత్**

తెలంగాణ రైతాంగ పోరాట యోధులు వ్యవసాయ కార్మిక సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కాచం కృష్ణమూర్తి స్ఫూర్తితో మరిన్ని ప్రజా పోరాటాలు నిర్మించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జల్లెల పెంటయ్య పిలుపునిచ్చారు. కాచం కృష్ణమూర్తి 19వ వర్ధంతి సందర్భంగా స్థానిక రామన్నపేట కాచం కృష్ణమూర్తి, జగన్నాథం భవన్ లో చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నిజాం బండ్లు అయిన రజాకార్ బలగాలకు దొరలు పెత్తందారులకు వ్యతిరేకంగా గ్రామాల్లో కూలీలను కూడగట్టి సాయిధ పోరాటాన్ని నడిపాడని అన్నారు. రామన్నపేట మండల ప్రాంతంలో కృష్ణమూర్తి పోరాటం వెలకట్టలేనిదని, సాయుధ పోరాటం నుండి అనంతరం జరిగిన ప్రజా పోరాటాల్లో ముందుండి నడిచారని అన్నారు. కాచం కృష్ణ మూర్తి ఆశయాల సాధన కోసం కృషి చేయాలని తెలిపారు.కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యుడు వనం ఉపేందర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్, కందుల హనుమంతు, మండల కమిటీ సభ్యులు బావండ్లపల్లి బాలరాజు, గన్నెబోయిన విజయభాస్కర్, నాగటి ఉపేందర్,గాదె నరేందర్,గొరిగే సోములు,పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, నాగటి ఉపేందర్,ఎండి రషీద్, తొలుపునూరి శ్రీనివాస్, వేముల సైదులు, మేడి గణేష్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివకుమార్, నీల అయిలయ్య, పాల్వంచ జగతయ్య, పల్లె సత్యం,పులి బిక్షం, బైకాని నరసింహా,గొరిగే మల్లేష్,మెట్టు శ్రవణ్, శానగొండ రాము,రసాల రమేష్, శానకొండ వెంకటేశ్వర్లు, గుండాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సమస్యలపై పంచాయతీ సెక్రెటరీ కి వినతిపత్రం

**నవభారత్ కొత్తగూడెం ఆగష్టు 01**

గ్రామ సమస్యల మీద రుద్రంపూర్ గ్రామపంచాయతీ సెక్రెటరీ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఎర్రగడ్డ లో వీధి లైట్లు ఏర్పాటు చేయాలని విధులన్నీ పిచ్చి మొక్కలు శుభ్రం చేయాలని వర్షాకాలంలో పాములు తేళ్లు తో చిన్నపిల్లలకు చాలా ఇబ్బందిగా ఉందని గ్రామ సెక్రెటరీ కి తెలియజేయగా స్పందించి త్వరలో చేపిస్తానని హామీ ఇచ్చారు ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి నాయకులు బదే



రమేష్ ఎర్రగడ్డ ఏరియా పెద్దమనుషులు డాక్టర్ నరసింహారావు గారు పాల్గొన్నారు.

# ఆకుబత్తిని శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించిన



**నవభారత్ సిద్దిపేట నియోజకవర్గ ప్రతినిధి ఆగస్టు 01**

రాజగోపాల్ పేట గ్రామంలోని ఆకుబత్తిని శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎర్ల సోమిరెడ్డి అన్న, కోలా రమేష్ గౌడ్ అన్నలి , ఆకుబత్తిని జనార్దన్, చేర్యాల రాంబాబు, దాసరి రవి కుమార్, రచ్చ సిద్దు, చింటూ గౌడ్, ధర్నా హరిప్రసాద్ సంపత్ చౌదరి, తదితరులు....

నవభారత్
జాతీయ తెలుగు దినపత్రిక
శనివారం 02 ఆగష్టు 2025

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన సామాజిక బాధ్యత..

**-బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనే లక్ష్యంగా ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలు..**

**-ఆపరేషన్ ముస్కాన్-ఎక్స్ ఐ ద్వారా 126 మంది బాల కార్మికులకు విముక్తి.. బాలలను కార్మికులుగా పనిలో పెట్టుకున్న 81 మంది పై కేసులు నమోదు.**

**-ఆపరేషన్ ముస్కాన్ ను విజయవంతం చేసిన, వివిధ శాఖలకు చెందిన అధికారులను, సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్.**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధిన భారత్ఆగస్టు 1..**

బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమమే ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ అని, బాల కార్మికులకు విముక్తి కల్పించడానికి, ప్రతి సంవత్సరం జనవరి నెలలో ఆపరేషన్ స్మైల్, జూలై నెలలో ఆపరేషన్ ముస్కాన్ పేర్లతో రెండు నెలల పాటు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఎస్పీ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా బాలకార్మికులకు విముక్తి కల్పించి, పాఠశాలలకు పంపించడం జరుగుతుందని అన్నారు. గత నెల రోజులుగా అనగా జూలై 1 నుండి 31 వరకు నిర్వహించిన ఆపరేషన్ ముస్కాన్-ఎక్స్ ఐలో భాగంగా వివిధ శాఖలు పోలీసు శాఖ, చైల్డ్ లేబర్, సి.డబ్ల్యూ.సి, డి.సి.పి.యు. విద్యాశాఖ మరియు చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్ మొదలైన శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించి, ఆపరేషన్ ముస్కాన్-ఎక్స్ ఐ ను విజయవంతం చేయడం జరిగిందని, ఆపరేషన్ ముస్కాన్, ఎక్స్ ఐ టీం ను జిల్లా ఎస్పీ అభినందించారు. ఆపరేషన్ ముస్కాన్ ఎక్స్ ఐ లో భాగంగా ఈ సంవత్సరం మొత్తం 126 మంది బాల కార్మికులను రక్షించడం జరిగింది. వీరిలో 119-మంది బాలు రు, 07-మంది బాలికలు ఉన్నారని, బాలలను కార్మికులుగా పనిలో పెట్టుకున్న యజమానులపై 81 కేసులు నమోదు చేయడం జరిగిందని, అట్టి



వ్యక్తులపై చట్ట రిత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. 18 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న పిల్లలను పనిలో పెట్టుకున్నా, వెట్టిచాకిరికి గురి చేసినా, బలవంతంగా బిక్షాటన చేయించినా, పశువుల కాపరులుగా, కిరాణం దుకాణాలు, మెకానిక్ షాపులు, హొటళ్లు, ఇటుక బట్టీలు, పౌల్ట్రీ ఫామ్ లు ఇతర ప్రదేశాల లోనూ పని చేయించడం.

చట్టరీత్యా నేరం, ఎవరైనా పై చర్య లకు పాల్పడితే అట్టి వ్యక్తులపై చట్టరిత్య క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. బాల కార్మికులు ఎవరైన కనిపించినట్లయితే చైల్డ్ లైన్ నెంబర్ 1098 లేదా డైల్ 100 కు గాని సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్పీ అన్నారు.

## కస్తూరిబా బాలికల విద్యాలయం(కేజీబీవీ)లో డిజిటల్ తరగతుల పరిశీలన

### మండల విద్యాధికారి ఎన్.శంకర్

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవభారత్ఆగస్టు 1.**



సదాశివపేట పట్టణంలోని కస్తూరిబా బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. ఖాన్ అకాడమీ రూపొందించిన డిజిటల్ పాఠ్యాంశాలు చాలా బాగున్నాయని, ప్రత్యేకంగా గణితం ,జీవశాస్త్రం,భౌతిక శాస్త్రం పాఠ్యాంశాలు ఐఐటీ,జేఈఈ,ఎంసెట్ స్థాయిలో సమస్యలు కష్టం అనిపించకుండా వాటిని చాలా సులభంగా అర్థం అయ్యేలా వీడియోలు ఉన్నాయని విద్యార్థినులు తెలియజేశారని అన్నారు. తరగతి వారిగా అటెండెన్స్ రిజిస్టర్లు పరిశీలించి చాలా రోజులుగా పాఠశాలకు రాని విద్యార్థినులకు తల్లిదండ్రులకు ఫోన్ చేసి మాట్లాడాలని తెలుపడం జరిగిందని, ప్రతిరోజుడీ.ఎస్.ఈ-ఎఫ్.ఆర్.ఎస్ యాప్ లో విద్యార్థినుల అటెండెన్స్ తరగతి టీచర్స్ తీసుకోవాలని,వంటశాలను పరిశీలించి, మెన్యూ ప్రకారం విద్యార్థినులకు రుచికరమైన భోజనం వడ్డించాలని తెలపడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. ఈకార్యక్రమంలో కేజీబివి ఎస్.ఓ లలిత, సిఆర్పిరాజేశ్వర్,పి.జి-సిఆర్టిలు మరియు సిఆర్టిలు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

## సిపిఐ పార్టీ పట్టణ సమితి ఆధ్వర్యంలో ఎన్ హెచ్ డి కార్యాలయం నందు ధర్నా



**నవభారత్ కొత్తగూడెం ఆగస్టు 01**

సిపిఐ పార్టీ పట్టణ సమితిఆధ్వర్యంలో శుక్రవారం ఒకటవ తారీఖున ఎన్ హెచ్ డి ఈ కార్యాలయంనందు ధర్నా నిర్వహించి మెమోరాండం ఇచ్చిన అనంతరం సిపిఐ పార్టీ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య మాట్లాడుతూ రాంపురం నుండి పాలవంచ నాగారం వరకు జాతీయ రహదారిపై భారీ వర్షాల కారణంగా ఏర్పడిన గుంటలను తక్షణమే పూచాలి అదేవిధంగా రామవరం గోధుమ వాగు బ్రిడ్జిపై పై ఏర్పడిన గుంటల వలన వర్షం నిండిపోయి టూ వీలర్ వాహందారులు ఆటో డ్రైవర్లు పాదాచార్యులు అనేక ఇబ్బందులు పడుతూ అనేక యాక్సిడెంట్లు జరిగిన సందర్భంగా తక్షణమే గోధుమ పై ఉన్న గుంటలను పూడ్చాలని నేషనల్ హైవే అధికారులను డిమాండ్ చేశారు నేషనల్ హైవే అధికారులు నామ మాత్రము ఇసుక కంకర వేసి గుంటలు నింపుట వలన ప్రయోజనం లేదు శాశ్విత పరిష్కారం చూపాలి అందువలన గుంటలలో నీరు నిలుస్తున్న సందర్భంగా టు వీలర్ వాహందారులు అరిచేతుల్లో ప్రాణం పెట్టుకుని ప్రయాణించవలసిన అవసరం ఏర్పడుతుంది ఈ మధ్యకాలంలో పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారని అనేక ప్రమాదాలు బారిన పడి కాళ్లు చేతులు విరిగి వికలాంగులుగా మారి మారటం ఇది చాలా బాధాకరమైన విషయం వెంటనే పరిగణించి గోధుమ బ్రిడ్జిపై గుంటలను మొర్రేడు బ్రిడ్జిపై ఉన్న గుంటలను తక్షణమే పూడ్చి ప్రమాదాల నుండి ప్రజలను కాపాడవలసిన అవసరం నేషనల్ అధికారులపై ఎంతైనా ఉంది జాతీయ రహదారి నిర్మాణం పన్నులు ఆపివేసిన కాంట్రాక్టర్ పై తగులు చర్యలు తీసుకొని రోడ్డుకి ఇరువైపులు ఉన్న డ్రైనేజీని బ్రిడ్జిపై గుంటలను తక్షణమే పూర్తి చేయవలసిందిగా నేషనల్ అధికారులని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి మునిగడప వెంకటేశ్వర్లునేరెళ్ల రమేష్ జిల్లా సమితి సభ్యులు భుఖ్య శ్రీనివాస్ వన్ టౌన్ ఏరియా సహాయ కార్యదర్శి కొల్లాపూర్ ధర్మరాజు త్రీ టౌన్ ఏరియా సహాయ కార్యదర్శిలు విజయకుమార్ పోలోజు చారి కూరపాటి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

## జాడి మంజులను పరామర్శించిన తెలంగాణ

**-జై తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం**

**-ప్రభుత్వం దృష్టికి తీసుకెళతాం**

**-జై తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు రషీద్**



**నవభారత్ కొత్తగూడెం ఆగష్టు 01**

కొత్తగూడెం జిల్లా కేంద్రం లోని రైటర్ బస్తి ఏరియాలో పేద కుటుంబానికి చెందిన తెలంగాణ ఉద్యమ నాయకురాలు, విద్యార్థి,మహిళా నాయకురాలు జాడి మంజుల గత కొంత కాలంగా గుండె, లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. తెలంగాణ ఉద్యమంలో పని చేసినటువంటి మహిళా నాయకురాలు అనారోగ్య పరిస్థితి చూసి చలించి పోయారు.సోషల్ మీడియా లో విషయం తెలుసుకొని , వారి స్వగృహం కు వెళ్ళి కొంత ఆర్థిక సహాయం చేసి, పూర్తి విషయాలు తెలుసుకుని ధైర్యం చెప్పి ఈ విషయాన్నీ ప్రజా ప్రభుత్వం అయినటువంటి ముఖ్యమంత్రి, మంత్రుల దృష్టికి తీసుకెళ్లి, మాట్లాడి పూర్తి సహకారం మీ కుటుంబానికి ఉంటుందని హామీ ఇచ్చారు అయితే ప్రస్తుతం మంజుల హైదరాబాద్ లోని మహావీర్ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వారి కుటుంబానికి ఆర్థికంగా తోడ్పాటు అందిస్తామని రషీద్ అన్నారు.అలాగే తోటి ఉద్యమ మిత్రులు, శ్రేయోభిలాషులు, సామాజిక, విద్యార్థి, యువజన, మహిళ,రాజకీయ,ప్రజా సంఘాల నాయకులు మానవత్వంతో స్పందించి మహిళ ఉద్యమకారురాలు మంజులని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తమకు తోచినంత సాయం చేయాలని అన్నారువారి వెంట ఐలయ్య,బుడగం నాగేశ్వరరావు, రేగళ్ల శ్రీనివాస్, ఎస్ డి టి ఉసేన్, తాజుద్దీన్, వీరభద్రం, పాల్గొన్నారు

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జ్యోతి ఆదేశాల మేరకు

**-డెంగ్యూ కేసుల మరియు సీజనల్ వ్యాధుల గురించి**

**ఖానాపురం సబ్ సెంటర్ పరిధిలోని**





**నర్సంపేట నవభారత్ ఆగస్టు 1**

మనుబోతుల గడ్డ లో. మరియు ధర్మరావుపేటలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి డెంగ్యూ మరియు మలేరియా రాపిడ్ కిట్స్ ద్వారా పరీక్షలు నిర్వహించి సాధారణ జలుబు దగ్గు జ్వరం ఇతర ఆరోగ్య సమస్యలకు మందులు ఇవ్వడం జరిగింది. దోమల నివారణ మందులు సబ్ యూనిట్ ఆఫీసర్ నందా పర్యవేక్షణలో తిమోఫాస్ మురికి నీటి గుంటలు సైడు కాలువలు మీరు నిల్వ ఉన్నచోట స్ప్రే చేయడం జరిగింది పి వి ఆర్ ఈ టి హెచ్ ఆర్ ఐ ఎ అనే మందు ఇండ్లలో స్ప్రే చేయించడం జరిగింది. ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండరని ప్రతి మంగళ శుక్రవారాల్లో డ్రైడే పాటించాలని నీరు నిలువ ఉండకుండా చూడాలని సాయంత్రం పూట వేపాకు పొగవేసుకోవాలని పాత టైర్లు ,కొబ్బరి చిప్పలు పగిలిన సీసాలు ప్లాస్టిక్ కప్పులు టీ కప్పులు తొలగించాలని వారానికి ఒకసారి నీటి డబ్బాలు డ్రమ్ముడు శుభ్రపరచాలని కిటికీలు డోర్లకు దోమతెరలు అమర్చుకోవాలని తెలియజేయడం జరిగింది ఇంటి పరిసరాల్లో నీటి నిలువలు ఉంటే ఆయిల్ బాల్స్ వేయాలనిదోమలు కుట్టకుండా ఉండాలంటే దోమలు పుట్టకుండా చూడాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ సునీత సబ్ యూనిట్ ఆఫీసర్ నంద హెల్త్ సూపర్వైజర్ దామోదర్ రెడ్డి ఏ ఎన్ ఎం లు పరోషిని, సునీత, సుజాత హెల్త్ అసిస్టెంట్గొడిశాల భాస్కర్,ఆశాలు దేవేంద్ర, విజయ, పద్మజ పవిత్ర, చిట్టి, సుజాత మరియు కార్యదర్శులు కల్పన ,అనిత గ్రామపంచాయతీ సిబ్బంది చంద్రయ్య రాజు, ఉస్మాన్ మొదలగువారు పాల్గొన్నారు.

## లోహిత్ సాయి హాస్పిటల్ డాక్టర్ భాస్కర్ పైన తెలంగాణ మెడికల్ కౌన్సిల్‌లో ఫిర్యాదు

**-బీఎస్పీ అధ్యక్షులు పుల్లూరు ఉమేష్**

**నవభారత్ సిద్దిపేట నియోజకవర్గ ప్రతినిధి ఆగస్టు 01**




బహుజన్ సమాజ్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ అధ్యక్షుడు పుల్లూరు ఉమేష్ హైదరాబాదులోని సుల్తాన్ బజార్ లో గల తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ లో సిద్దిపేట పట్టణంలోని లోహిత్ సాయి హాస్పిటల్ డాక్టర్ భాస్కర్ గారి లైసెన్సు రద్దు చేయాలని ఈ సందర్భంగా తెలంగాణ మెడికల్ కౌన్సిలింగ్ చైర్మన్ గారికి ఫిర్యాదు చేయడం జరిగింది. ప్రైవేట్ ఆసుపత్రి లో సరైన వైద్యం అందించకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న లోహిత్ సాయి హాస్పిటల్ పైన ఫిర్యాదు చేయడం జరిగింది. గతంలో జిల్లా కలెక్టర్ గారికి డీఎంహెచ్ఓ గారికి ఫిర్యాదు చేసిన ఎలాంటి ఫలితం లేకుండా పోయింది. తక్షణమే అతని యొక్క లైసెన్స్ క్యాన్సిల్ చేయాలని ఈ సందర్భంగా మెడికల్ కౌన్సిల్ గారికి విన్నవించడం జరిగింది. జూలై 11న సిద్దిపేట పట్టణానికి చెందిన ఇర్ఫాన్ అనే వ్యక్తి హాస్పిటల్ కు కడుపు నొస్తుందని నడుచుకుంటూ వస్తే అతనికి అపెండెక్స్ ఆపరేషన్ చేయాలని ఆపరేషన్ థియేటర్ లోకి తీసుకుని వెళ్లి ఎమర్జెన్సీ ఉందని హైదరాబాద్కు తీసుకెళ్లాలని లోహిత్ సాయి హాస్పిటల్ యజమాన్యం చెప్పడంతో హైదరాబాద్ లోని కిమ్స్ హాస్పిటల్ కు తరలించారు. అక్కడి ఆసుపత్రి యజమాన్యం అతనికి ఓవర్డోస్ అనస్థీషియా ఇవ్వడం వలన చనిపోయాడని వారు తెలిపారు. దీన్ని కప్పిపుచ్చుకోవడానికి లోహిత్ సాయి హాస్పిటల్ డాక్టర్ భాస్కర్ రావు అక్కడి వైద్యులతో ఇక్కడే చనిపోయాడని చెప్పాలని వారితో ఒప్పందం కుదుర్చుకుందామని హైదరాబాద్ కిమ్స్ హాస్పిటల్ కు వెళ్తే అక్కడి వైద్యులు ససేమిరా అనడంతో చేసేదేమీ లేక వెను తిరిగాడు. ఇలాంటి దారుణాలు ఈ హాస్పిటల్లో ఎన్ని జరిగినా బాధితులు ఏం చేయాలో తెలియక లబోదిబో అంటున్నారు. తక్షణమే అతనికి లైసెన్సు ను క్యాన్సల్ చేసి హాస్పిటలను సీజ్ చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. లేదంటే దీనిపైన పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఈ సందర్భంగా పుల్లూరు ఉమేష్ హెచ్చరించాడు.

## రహదారికి అడ్డుపడుతున్న రైతులపై చర్యలు తీసుకోండి

**- జల్లేపల్లి గ్రామంలో దేవుని గుట్టకు వెళ్లే రోడ్డుకు అడ్డుపడుతున్న ఇద్దరు రైతులు.**

**- గ్రామస్తులు అందరూ ఏకీభవించిన ఆ ఇద్దరు మాత్రం ఏకీభవించడం లేదు.**



**పాలేరు ఆగస్టు 1 (నవభారత్ )**

తిరుమలాయపాలెం మండలం జల్లేపల్లి గ్రామంలో దేవుని గుట్ట వెళ్ళు మట్టి రోడ్డు పనులకు అడ్డుపడుతున్న ఇద్దరు రైతులపై చర్యలు తీసుకోవాలని శుక్రవారం తహసిల్దార్ లూథర్ విల్సన్ కు ఆ వినతి పత్రం అందజేశారు . వివరాలలోకి వెళితే జల్లేపల్లి గ్రామంలో వెంకటేశ్వర స్వామి భక్త బృందము వ్యవసాయ రైతులు అందరూ కలిసి హైదర్ సాయిపేట వెళ్ళు ఆర్ అండ్ బి రోడ్డు నుండి దేవుని గుట్టకు వెళ్ళు భక్తుల సౌకర్యార్థమై వ్యవసాయ రైతుల సౌకర్యమై రోడ్డు సరిగా లేనందున గతంలో ఎన్నో మార్లు ఎన్నో ప్రభుత్వాలకు విన్నవించుకున్నా గాని చివరికి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణం శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి విన్నవించగా. తక్షణమే స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రోడ్డు మంజూరు చేయడం జరిగింది. రోడ్డుపనులకు గాను 14/7/ 2025 వ తారీకున రోడ్డు వేయుటకు ప్రారంభోత్సవ కార్యక్రమం చేసి రోడ్డు మంజూరు చేసిన ఈ రోడ్డును ప్రజలు రైతులు అందరూ ఉపయోగించుకునేలాగా చేయాలని కోరినారు. కానీ ఆ మార్గంలో ఉన్న రైతులు అందరూ రోడ్డు సౌకర్యార్థమై తమకు కావలసినంత భూమిని ఇవ్వటానికి ముందుకొచ్చారు కానీ ఇద్దరు రైతులు మాత్రం రోడ్డు నిర్మాణానికి సహకరించ పోగా ఆటంకం కలిగిస్తున్నారు. రోడ్డు నిర్మాణ క్రమంలో వీరి యొక్క భూమి నామమాత్రం గానే తరుగు వస్తుంది మిగతా రైతులందరూ వారి యొక్క భూములను ఎవరికి వారు స్పష్టంగా స్వచ్ఛందంగా ఇవ్వటానికి ముందుకు వచ్చారు కేవలం ఇద్దరు వ్యక్తులు మాత్రమే రోడ్డు పనులకు ఆటంకం కలుస్తున్నారు. వారిపై సరియైన క్షేత్రస్థాయిలో విచారణ జరిపించి వారి ఇరువురిని సమన్వయపరిచి ప్రజలకు ఉపయోగపడే రోడ్డు నిర్మాణం జరిగే విధంగా సహకరించాలని ఎమ్మార్వోకి వినతి పత్రం ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పొట్ల కిరణ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఓబీసీ సెల్ ఆధ్వర్యంలో గ్రంథాలయ చైర్మన్ కు ఘన సన్మానం




**నవభారత్ కొత్తగూడెం ఆగష్టు 01**

భద్రాద్రి కొత్తగూడెం ఓ బి సి సెల్ ఆధ్వర్యంలో గ్రంథాలయ చైర్మన్ కు ఘన సన్మానం. ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయం చైర్మన్ పసుపులేటి వీరబాబు కి ఓ బి సి భద్రాద్రి జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు ఆధ్వర్యంలో కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో గల గ్రంథాలయంలో శాలువాతో సత్కరించి బొకే అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు పెద్దపీట వేస్తున్నటువంటి కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలుపుతూ మొదటినుండి కాంగ్రెస్ పార్టీలో కష్టపడేటువంటి వీరబాబు కి గ్రంథాలయం చైర్మన్ ఇవ్వడం బీసీలుగా గర్విస్తున్నాం అట్లాగే ఈ మధ్యకాలంలో మన జిల్లా నుండి ముగ్గురు బీసీ నాయకులకు టిపిసిసి జనరల్ సెక్రెటరీ పదవులు ఇవ్వడం జరిగింది అట్లాగే ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ మంత్రిగా బీసీ బిడ్డ శ్రీహరి అన్న నియమించడం జరిగింది దీన్నిబట్టి కాంగ్రెస్ పార్టీకి బీసీల పట్ల చిత్తశుద్ధితో సీఎం రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ బీసీ రాష్ట్ర చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీలు బీసీల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తున్నా అనడానికి మన జిల్లా నే ఆదర్శమని చెప్పారు ఈ కార్యక్రమంలో ఓ బి సి కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు అమడగాని జయప్రకాష్ జిల్లా జనరల్ సెక్రటరీలు రంజిత్ నాయుడు సైదుబాబు సుజాతనగర్ మండల అధ్యక్షుడు కసరబైన లక్ష్మణ్ లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షుడు రేగళ్ల వీరబాబు బీసీ నాయకులు బొబ్బల వెంకట్ మైనారిటీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి కరీం పాషా కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు ఎండి గౌస్ యూత్ కాంగ్రెస్ నాయకులు ఉస్మాన్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు

## ఏటూరునాగారం సామజిక ఆరోగ్య కేంద్రం సందర్శన

**ములుగు జిల్లా ప్రతినిధి/నవభారత్ ఆగస్టు 1:**

ఏటూరునాగారం సామజిక ఆరోగ్య కేంద్రంను సీజనల్ డిసీసేస్ ఉమ్మడి వరంగల్ జిల్లా స్పెషల్ ఆఫీసర్, తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్. వెంకటేశ్వర రెడ్డి సందర్శించి, సామాజిక ఆరోగ్య కేంద్రం లోని డాక్టర్లు, సిబ్బందినీ ఉద్దేశించి మాట్లాడుతూ, గిరిజన ప్రాంత ప్రజలకు వర్షాకాలంలో వచ్చే మలేరియా, డెంగ్యూ వ్యాధులపట్ల అవగాహనను పెంపొందించి వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఈ రాబోయే రెండు మాసాల వరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. సామాజిక ఆరోగ్య కేంద్రం , ఫీవర్ వార్డ్లో ,చికిత్స పొందుతున్న జ్వర బాధితుల ఆరోగ్య పరిస్థితులను, వారి కేస్ షీట్ పరిశీలించి, రోగులకు గల ప్లెట్లెట్స్ సంఖ్యను అడిగి తెలుసుకుని వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని సంబంధిత డాక్టర్లకు, సిబ్బందికి తెలియజేశారు. అనంతరం కేంద్రంలోని ఐ సి టి సి సెంటర్ ను సందర్శించి, హెచ్ఐవి టెస్టుల వివరాలను అడిగి తెలుసుకుని, హెచ్ఐవి బాధితులకు



మందులను పంపిణీ చేసి వారికి హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల అవగాహన కలిగించాలని సిబ్బందికి వివరించారు. అనంతరం రక్త నిధి సెంటర్ ను ప్రసూతి వార్డును సందర్శించి, తల్లులను వారి పిల్లల ఆరోగ్యాన్ని వారికి అందుతున్న వైద్యాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు, డిసిహెచ్ ములుగు డాక్టర్ జగదీష్ , సూపర్డెంట్ డాక్టర్ సురేష్, వివిధ విభాగాల అధికారులు డాక్టర్స్, ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నవభారత్
శనివారం 02 ఆగష్టు 2025

## వరి నాట్లు వేసే మహిళా రైతు కూలీలకు లంచ్ బ్యాగులను పంపిణీ

### - బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండన్న

**నవభారత్ త్రిపురారం ఆగస్టు 1**

నాగార్జున సాగర్ నియోజకవర్గం, త్రిపురారం మండలం,అల్వాలపాడు మరియు రాజేందర్ నగర్ గ్రామాల్లోని వరి నాట్లు వేసే మహిళా రైతు కూలీలకు లంచ్ బ్యాగులను పంపిణీ చేశారు రైతు బిడ్డ బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండన్న, ఈ సందర్భంగా బుసిరెడ్డి పాండన్న మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాల నుండి ప్రతి పల్లె,తండా మరియు అన్ని గ్రామాలను స్వయానా తిరుగుతూ ప్రజలు పడుతున్న బాధలను చుశాను మరియు చూస్తున్నాను.ఇప్పటి వరకు మన నాగార్జునసాగర్ నియోజకవర్గంలో బుసిరెడ్డి ఫౌండేషన్ ధ్వారా 12రకాల సంక్షేమ కార్యక్రమాలు కూడా చేశాం అని .అలాంటి సంక్షేమ కార్యక్రమంలో భాగమే బుసిరెడ్డి ఫౌండేషన్ ధ్వారా మహిళా రైతు కూలీలకు లంచ్ బ్యాగులను పంపిణీ కార్యక్రమం కూడా ఒకటి.ప్రతి వర్షాకాలంలో వరి నాట్లు వేసే మహిళా రైతు కూలీలు ప్లాస్టిక్ కవర్లులో లంచ్ బాక్స్ లు పెట్టుకొని పోవడం తానే స్వయన చూసి వారు ఆ ప్లాస్టిక్ కవర్ ని సంవత్సరాలు వాడుతున్నారు.దాని వలన అంటురోగాలు,పలు రకాల వ్యాధులు ప్రబలి అనారోగ్యానికి గురవుతున్నారు.ఒక్కోసారి ఆ ప్లాస్టిక్ కవర్ ని పొలాల్లో వేస్తున్నారు.ఆ ప్లాస్టిక్ కవర్స్ పొలాల్లో పేరుకుపోయి రైతులకు ఇబ్బంది కలుగుతుంది.దాని వల్ల రైతులకు దిగుబడి కూడా తగ్గుతుంది.ప్లాస్టిక్ ని నిర్మూలిద్దాం అనే సదుద్దేశంతో ఈరోజు



మహిళా రైతు కూలీలకు బుసిరెడ్డి ఫౌండేషన్ ధ్వారా కాటన్ లంచ్ బ్యాగులను పంపిణీ చేసాం అన్నారు. చేయి చేయి కలుపుదాం... ప్లాస్టిక్ భూతాన్ని నిర్మూలిద్దాం పర్యావరణ పరిరక్షణే ధ్యేయం గా ముందుకు సాగుదాం అంటూ మన సాగర్ ని మెరుగైన సాగర్ గా రూపుదిద్దుకుందాం అని ప్రజల్ని చైతన్యవంతులను చేశారు బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండన్నా,వీరితో పాటు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ కుమార్ రెడ్డి, అనుముల మండలం మాజీ వైస్ యంపిపి తిరుమలనాధ గుడి మాజీ ఛైర్మన్ బుర్రి రామిరెడ్డి, నెల్లికల్ మాజీ సర్పంచ్ పమ్మి జనార్ధన్ రెడ్డి,బాబుసాయిపేట మాజీ సర్పంచ్ కలగాని శ్రావణ్ కుమార్,అల్వాలపాడు మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు వెంకన్న యాదవ్, రాజేందర్ నగర్ సైదులు యాదవ్, గజ్జల నాగార్జున రెడ్డి, ఇస్రం లింగస్వామి, నితిన్,వంగాల భాస్కర్ రెడ్డి, గజ్జల శివారెడ్డి, షేక్ అబ్దుల్ కరీం,అల్వాలపాడు మరియు రాజేందర్ నగర్ మహిళా రైతు కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## కవితక్క నిరాహార దీక్షను జయప్రదం చేయండి

### బీసీల పట్ల కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదు

**నవభారత్ భద్రాచలం, ఆగస్టు 01**

ఆంధ్రాలో కలిపిన ఐదు గ్రామాలను తిరిగి భద్రాచలంలో కలిపేంత వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని తెలంగాణ జాగృతి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంఛార్జి డి. వీరన్న,నాయకురాలు మంజుల అన్నారు. శుక్రవారం భద్రాచలం పట్టణంలో హరిత టూరిజం హోటల్ నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్య,ఉపాధి రంగాల్లో బీసీలకు తగిన ప్రాధాన్యత కల్పించాలని, బిసి బిల్లును ఆమోద ముద్ర వేసేంతవరకు పోరాటాలను కొనసాగిస్తామని అన్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు తెలంగాణ రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద ఈ నెల 4,5,6 తేదీల్లో నిరాహార దీక్ష చేపట్టడం జరుగుతుందని, కవితక్క చేపట్టిన నిరాహార దీక్షను సబ్బండ వర్గాల ప్రజలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గత 18 నెలల కాలంలో బీసీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ కవితక్క వివిధ రూపాల్లో పోరాటాలను చేస్తున్నారని అన్నారు.



కవితక్క చేపట్టిన పోరాటాన్ని గమనించి కాంగ్రెస్ ప్రభుత్వం హడావుడిగా ఆర్డినెన్సు తీసుకువచ్చిందని అన్నారు. బీసీల మీద సవతి తల్లి ప్రేమను చూపిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం నాటకాలు ఆడుతుందని విమర్శించారు. కవితక్క చేపడుతున్న దీక్షకు డైవర్ట్ చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు అయ్యేంతవరకు విశ్రమించేది లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే రాష్ట్రంలోని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలతో కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చే విధంగా ప్రయత్నించాలని అన్నారు. అన్యాయంగా భద్రాచలం పరిధిలో ఉన్నటువంటి ఐదు గ్రామాలను ఆంధ్రలో కలిపారని వెంటనే వాటిని తిరిగి భద్రాచలం నియోజకవర్గంలో కలపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం జాగృతి నియోజకవర్గ అధ్యక్షులు భీంరావు రాంజీ, జాగృతి జిల్లా విద్యార్థి విభాగం జిల్లా కన్వీనర్ లకావత్ సురేష్, బండారి పృథ్వి రాజ్, ముంపుగ్రామాల ఐక్యత కమిటీ అధ్యక్షులు సంపత్, ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

## 94 మందిని రెస్క్యూ చేసి వారి తల్లిదండ్రులకు బంధువులకు అప్పగింత

**అన్ని శాఖల సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం.**

**బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పాటుపడాలి.**

**బడి ఈడు పిల్లలు బడులలో ఉండే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.**

**రాష్ట్ర, దేశ అభివృద్ధి యువతపై ఆధారపడి ఉంటుంది.**

**సంబంధిత షాపు యజమానులపై 27 కేసులు నమోదు చేయడం జరిగింది.**

**పోలీస్ కమిషనర్ బి. అనురాధ.**

**నవభారత్ సిద్దిపేట ఆగష్టు 01.**

ఆపరేషన్ ముస్కాన్ జూలై 1 నుండి 31 వరకు నెల రోజులపాటు నిర్వహించడం జరిగిందని, ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... ఆపరేషన్ ముస్కాన్ - పోలీస్ అధికారులు సిబ్బంది మరియు జిల్లా, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్ వివిధ డిపార్ట్మెంటు అధికారులు మరియు సిబ్బందితో నెల రోజులపాటు రిస్క్యూ ఆపరేషన్ చేయడం జరిగిందని తెలిపారు. రిస్క్యూ ఆపరేషన్ లో (94) మందిలో మగ పిల్లలు 84, ఆడపిల్లలు10 మంది, పిల్లలు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఒరిస్సా, ఛత్తీస్గఢ్, నేపాల్, బీహార్, కర్ణాటక, మధ్యప్రదేశ్, రాజస్థాన్, మేఘాలయ రాష్ట్రాలకు చెందిన పిల్లలను వారి తల్లిదండ్రులకు మరియు బంధువులకు అప్పగించడం జరిగిందన్నారు. బాల కార్మికులతో పనిచేయించుకుంటున్న యజమానులపై జిల్లాలో 27 కేసులు నమోదు చేయడం జరిగింది. రిస్క్యూ చేసిన వారిలో కిరాణం షాప్ లలో, మెకానిక్ షాపులలో, హోటళ్లలో పనిచేస్తూ పిల్లలు రోడ్డుపై భిక్షాటన చేస్తున్న, ఇటుక బట్టీలలో, బాలకార్మికులుగా పని చేస్తున్న పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులను మరియు బంధువులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి



అప్పగించడం జరిగింది. బాల కార్మికులతో పని చేయిస్తున్న వారిపై జిల్లాలో 27 కేసులు నమోదు చేయడం జరిగింది. సంబంధిత షాపు యజమానులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం చేసిన నోడల్ అధికారి సిద్దిపేట టాస్క్ ఫోర్స్ ఏసిపి రవీందర్, కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ మల్లేశం గౌడ్, ప్రతిరోజు మానిటర్ చేయడం జరిగిందిలి అందుకుగాను పోలీస్ అధికారులను సిబ్బందిని మరియు వివిధ డిపార్ట్మెంట్ అధికారులను పోలీస్ అభినందించారు.సంవత్సరం పొడవునా ఏ రోజైనా ఎప్పుడైనా ఎక్కడైనా బాల కార్మికులతో పనిచేయించినట్లు కనబడితే వెంటనే డయల్ 100, సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 సమాచారం అందించాలని సూచించారు. సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు.

## హస్నాబాద్ ముత్యాలమ్మ చెరువు కట్ట ప్రమాద కరంగా ఉంది

### ఇరిగేషన్ అధికారులు ఒక్కసారి పర్యవేక్షించండి. సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ డిమాండ్.

**పాలేరు ఆగస్టు 1(నవభారత్)**

పాలేరు నియోజకవర్గంలోని తిరుమలాయపాలెం మండలం సుబ్లేడ్ హస్నాబాద్ గ్రామాల మధ్యలో గల ముత్యాలమ్మ కుంట చెరువు కట్ట ప్రమాద అంచునా ఉన్నది మరమ్మతులు చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలపటం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ హస్నాబాద్ గ్రామ కార్యదర్శి పాలవాయి నాగయ్య మాట్లాడుతూ ముత్యాలమ్మ చెరువు కట్ట ,గతంలో వరదలు వచ్చి చెరువు కట్ట తెగి, అనేక రోజులు రవాణా వ్యవస్థకు ఇబ్బంది జరిగి వాహనాలు ప్రయాణికులు రాకపోకలకు తీవ్ర ఆటంకం జరిగింది దానివల్ల గ్రామల ప్రజలు తోపాటు చుట్టుపక్కల గ్రామస్తులు రాకపోకలకు రోడ్డు మార్గం పాలేరు టు మరిపెడ బంగ్లా వెళ్లడానికి ఇదే ప్రధాన దారి కనుక గత అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి ప్రయాణాలు, చేయడానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు దానికి తాత్కాలికంగా మరమ్మత్తులు చేసి చేతులు దులుపుకున్నారు తప్ప శాశ్వత పరిష్కారం చూపలేదు రాష్ట్రంలో రోజు వర్షాలు పడుతున్నాయి మండలంలో కూడా వర్షాలు పడుతున్న విషయం తెలిసిందే రానున్న రోజుల్లో వాతావరణ శాఖ వారు ముందస్తు హెచ్చరికలు చేశారు అధిక వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని తెలిపారు కావున మండల ఇరిగేషన్ అధికారులు దృష్టి పెట్టాలి ప్రజల అప్రమత్తంగా ఉండాలని, ముందు జాగ్రత్తలు చర్యలు తీసుకోవాలని వాతావరణ శాఖ హెచ్చరిస్తుంది అందుకోసం గ్రామంలో ఉన్న ముత్యాలమ్మ చెరువు కట్ట ఎప్పుడైనా తెగిపోయే ప్రమాదంలో ఉంది కావున తక్షణమే కట్ట భద్రతకు తగు చర్యలు తీసుకొని నష్టాన్ని నివారించాలి తక్షణమే మండలంలోని ఇరిగేషన్ శాఖ అధికారులు చెరువు కట్టను పరిశీలించి ముందస్తు చర్యలు తీసుకొని చెరువు కట్ట



వరద తాకిడికి తెగకుండా కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు..ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ గ్రామ కమిటీ నాయకులు రాచకొండ సాయిబాబు.. బండపల్లి రామాచారి..మాగి. రాకేష్. మాగి. మధు. లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు..

## ఈ చాలన్ కేసులు పెండింగ్ ఉన్న వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన సిద్దిపేట ట్రాఫిక్ పోలీసులు

**నవభారత్ సిద్దిపేట ఆగష్టు 01.**



రాజీవ్ రహదారి పొన్నాల వై జంక్షన్ వద్ద సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్, ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ విజయ్ భాస్కర్, ట్రాఫిక్ సిబ్బందితో కలిసి ఈ చాలన్ పెండింగ్ ఉన్న వాహనాల గురించి తనిఖీ నిర్వహించగా గత కొన్ని రోజుల నుండి ఈ చాలన్ కేసులు ఓవర్ స్పీడ్, విత్అౌట్ సీట్ బెల్ట్, విత్అౌట్ సీట్ హెల్మెట్, త్రిబుల్ రైడింగ్ పెండింగ్ ఉన్న వాహనాలు గురించి స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. (450) వాహనాలపై, పెండింగ్ ఉన్న ఈ చాలన్ కేసులు గుర్తించి వాహనాల యజమానులుతో పేటీఎం, ఈ చాలన్ ఆన్లైన్ యాప్ ద్వారా జరిమానా కట్టించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపి సుమన్ కుమార్ మాట్లాడుతూ... తరచుగా ఈ చాలన్ పెండింగ్ ఉన్న వాహనాల గురించి స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని తెలిపారు. 3 కానీ అంతకంటే ఎక్కువ ఈ చాలన్ పెండింగ్ ఉన్న వాహనదారులు వారి ఫోన్ నెంబర్లకు మెసేజ్ వస్తుంది. అది చూసుకొని వెంటనే పేటీఎం/ మీసేవ/ ఫోన్ పే, ఈ చాలన్ ఆన్లైన్ యాప్ ద్వారా, బ్యాంకు ద్వారా ఆన్ లైన్ లో జరిమానా చెల్లించాలని సూచించారు. మోటార్ సైకిల్ వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలని, కారు డ్రైవర్లు సీట్ బెల్ట్ ధరించి నడపాలని, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించే క్షేమంగా గమ్య స్థానాలకు చేరుకోవాలని సూచించారు. ప్రమాదాల నివారణ గురించి అధిక వేగంగా మరియు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించకుండా వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.

## తల్లి పాల ప్రాముఖ్యతపై అవగాహన

**వరంగల్ జిల్లా ప్రతినిధి నవభారత్ ఆగస్టు 01**



ప్రతి సంవత్సరం తల్లిపాల ప్రాముఖ్యతపై ఒకటి ఆగస్టు నుండి ఏడు ఆగస్టు వరకు నిర్వహించడం జరుగుతున్నది. శుక్రవారం వరంగల్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు అధ్యక్షతన సికేఎం ఆసుపత్రి వరంగల్ నందు తల్లి పాల వారోత్సవాల పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ సదస్సు లో గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు వారి కుటుంబీకులు పాల్గొని ఈ తల్లి పాల ప్రాముఖ్యత గురించి తెలుసుకున్నారు.జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ తల్లి పాల వలన బిడ్డ కు తల్లికి మధ్య అనుబంధం పెరుగును అని తెలిపినారు. తల్లి పాలు బిడ్డ త్రాగడం వలన బిడ్డ కు వ్యాధి నిరోధక శక్తి పెరుగును. పోషకాలు గలిగిన ఆహారము అందును. జీర్ణశక్తి పెరుగును.అస్తమ, ఊబ కాయము రాకుండా ఉండును. మానసికంగా అభివృద్ధి చెంది చురుకుగా ఎదుగుదల ఉండును అని తెలిపినారు.తల్లి బిడ్డకు పాలు ఇవ్వడం వలన బరువు తగ్గునని, గర్భాశయము సాధారణ స్థితికి వచ్చునని, క్యాన్సర్లు రాకుండా ఉంటాయని, మానసిక ప్రశాంతత ఉంటుందని తెలిపినారు. ప్రతి బిడ్డ తన తల్లి పాలు తాగే హక్కును పొందటట్లు చూడాలని వివరించినారు.ఈ తల్లిపాల వారోత్సవాలు ఆగస్టు ఒకటి నుండి వారం రోజుల వరకు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ సిబ్బంది, ఐ సి డి ఎస్ డిపార్ట్మెంట్ సిబ్బంది సమన్వయంతో తల్లి పాల వారోత్సవాలను నిర్వహిస్తున్నారని వివరించినారు.ప్రజలు తప్పనిసరిగా తల్లిపాల ప్రాముఖ్యత గురించి తెలుసుకొని బిడ్డకు ముర్రుపాలు అందే టట్లు చూడాలని సూచించారు.ఈ కార్యక్రమం లో సి కె ఎం ఆసుపత్రి సూపరిండెంట్,ఆర్ ఎం ఓ డాక్టర్ మురళి, డిప్యూటీ డిఎంహెచ్ ఓ డాక్టర్ ప్రకాష్, ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ అర్చన, సంబంధిత సిబ్బంది, గర్భిణీ స్త్రీలు పాలిచ్చే తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## బల్దియా పరిధి లోని వివిధ డివిజన్లలో అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం

**వరంగల్ జిల్లా ప్రతినిధి నవభారత్ ఆగస్టు 01**



గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధి లోని వరంగల్ పరకాల నియోజకవర్గం బల్దియా పరిధి లోని గల 15,16,17 డివిజన్ లలో చేపట్టి కొనసాగు తున్న వివిధ అభివృద్ధి పనుల తో పాటు నీటి సరఫరా తీరు, శానిటేషన్ తదితర అంశాల పురోగతిపై జీ డబ్ల్యు ఎం సి ప్రధాన కార్యాలయం లోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశం లో పరకాల నియోజక వర్గ శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ కలిసి సమీక్షించిన నగర మేయర్ గుండు సుధారాణి.ఈ కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి, ఇంచార్జి ఎస్ ఈ, సిటీ ప్లానర్ లు మహేందర్, రవీందర్, రాడేకర్, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, ఈ ఈ లు తదితరులు పాల్గొన్నారు.

## అతిథి గృహాన్ని ప్రారంభించిన పశ్చిమ ఎమ్మెల్యే నాయిని, నగర మేయర్



**హనుమకొండ జిల్లా ప్రతినిధి నవభారత్ ఆగస్టు 01**

తెలంగాణ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యం లో హనుమకొండ లోని సుబేదారి ప్రాంతం.లో నూతనంగా నిర్మించిన అతిథి గృహాన్ని (గెస్ట్ హౌస్)ను స్థానిక వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించిన నగర మేయర్ గుండు సుధారాణి.ఈ కార్యక్రమం లో రెడ్ క్రాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈ వి శ్రీనివాస్, వరంగల్ డివిజన్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు, డిపిఈఓ వరంగల్ అర్బన్ (నోడల్) చంద్రశేఖర్, వరంగల్ రూరల్ డిపిఈఓ అరుణ్ కుమార్,డిపిఈఓ జనగాం అనిత, డిపిఈఓ భూపాలపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు1 తేదీ మాలల బతుకుల్లో చీకటి రోజు

**నవభారత్ దుబ్బాక ఆగష్టు 01.**



దుబ్బాక నియోజకవర్గ మండల కేంద్రంలో శుక్రవారం మాల మహానాడు ఆధ్వర్యంలో బ్లాక్ డే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు పొలిటూ బ్యూరో చైర్మన్ ర్యాకం శ్రీరాములు, తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా కార్యవర్గ సభ్యులు కాల్వ నరేష్, దుబ్బాక అంబేద్కర్ సంఘ అధ్యక్షులు కాల్వ లింగం మాట్లాడుతూ... మాట్లాడుతూ ఏబిసిడి వర్గీకరణకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలకు వర్గీకరణ అవకాశాలు ఇవ్వడం బాధాకరమైన విషయమని తెలియజేశారు. అన్నదమ్ముల్లా కలిసి ఉన్న మాల మాదిగ ఉపకులాలను వేరు చేస్తూ రాజకీయ అబ్బం గడుపుకుంటున్నారని వారు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ అంశాన్ని తొలగించకుంటే జరగబోయే ఎన్నికల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు మాలలు ఓట్ల ద్వారా బుద్ధి చెబుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు తునికి సురేష్, ఆస ప్రభాకర్ బాబాజీ శ్రీనివాస్ బైండ్ల నారాయణ బావాజీ రాజేష్, అస రాజు, దాస్ తదితరులు పాల్గొన్నారు.

నవభారత్
శనివారం 02 ఆగష్టు 2025

## పేదోడి కల నెరవేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం..

### హర్షం వ్యక్తం చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు

### సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం.



**నర్సంపేట నవభారత్ ఆగస్టు 1**

చెన్నారావుపేట మండలం జల్లి గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన మహోత్తర కార్యక్రమాలలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఒకటని కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బాధవత్ బాలు నాయక్ అన్నారు.... ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారం తో ఝల్లి గ్రామం లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయినవి బేస్మెంట్ లెవల్ పూర్తి కాగా మొదటి విడత 100000(లక్ష ) రూపాయలు 11 మంది కి మంజూరు అయినా సందర్బంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చిత్ర పటానికి ఝల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు.. ఈ కార్యక్రమం లో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాధవత్ బాలు నాయక్, సొసైటీ డైరెక్టర్ దొంతరబోయిన కొమ్మలు, మాజీ సర్పంచ్ జరుపుల మారి బిక్షం, మాజీ ఉప సర్పంచ్ గంధం బాలరాజు, జరుపుల ప్రవీణ్,మంద శంకర్,బిట్ల శ్రీనివాస్, పింగిలి రజినీకార్ రెడ్డి,బోడ కిషన్, బోడ జుమ్లాల్,బోడ విజేందర్,గాదె కర్ణాకర్, బాలు, స్వామి,వంగపండ్ల రాజు, పిల్లల వీరన్న, మెండె విజేందర్,మహమ్మద్ ఆసిఫ్, ఇండ్ల సునీల్, భూక్యా సంతోష్,దొంతరబోయిన సురేష్,మేర్గు విజేందర్,సముద్రాల బిక్షం,కొర్ర శాంత భద్రు, జరుపుల సురేష్,విజయ్,శ్రీను, యాకుబ్,రాదారపు యాకాబ్రం,సుమన్ మరియు తదితరులు పాల్గొన్నారు..

## విద్యార్థులకు అన్ని రకాల మౌళిక వసతులు కల్పించాలి

### దేవగిరిపట్నం మైనార్టీ రెసిడెన్షియల్ హాస్టల్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ములుగు జిల్లా ప్రతినిధి/నవభారత్ ఆగస్టు 1:**



ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది రాకుండా.. అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.అన్నారు. శుక్రవారం ములుగు మండలం లోని దేవగిరిపట్నం మైనార్టీ రెసిడెన్షియల్ హాస్టల్‌ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సందర్శించారు.మైనారిటీ గురుకుల పాఠశాలను సందర్శించిన కలెక్టర్ వంటగది, సరుకుల గదిని, విద్యార్థులు నిద్రించే గదులను తనిఖీ చేశారు. రిజిస్టర్లను పరిశీలించారు. ప్రభుత్వం ఇచ్చిన కామన్ డైట్ మెనూ ఖచ్చితంగా అమలు చేయాలని నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధుల నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఆరోగ్య పరమైన జాగ్రత్తలు ప్రతీ విద్యార్థి పాటించాలని అన్నారు. స్టడీ అవర్స్ లో ఉన్న విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడి విద్యార్థులను ఇంగ్లీష్ కు సంబంధించిన ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు.ఈ కార్యక్రమంలో ప్రిసిపాల్ శ్రీలత, విద్యార్థులు, పాల్గొన్నారు.

## బీజేపీ శిక్షణా శిబిరం సమావేశం



**నర్సంపేట నవభారత్ ఆగస్టు 1**

హనుమకొండ, వరంగల్, ములుగు, ఖమ్మం సహా 10 జిల్లాల మండల/డివిజన్ అధ్యక్షుల కోసం నిర్వహించిన బీజేపీ శిక్షణా శిబిరం సమావేశంలో పాల్గొని మోదీ పాలన, రాబోయే ఎన్నికల వ్యూహాల పార్టీ బలోపేతం కోసం అవసరమైన ప్రణాళికలపై దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గలోని నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, నర్సంపేట రూరల్ మండలం అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, ఖానాపూర్ మండలాధ్యక్షులు రాధారపు అశోక్, దుగ్గొండి మండల అధ్యక్షులు నేదురు రాజేందర్, నల్లబెల్లి మండల అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్, చెన్నరావుపేట మండల అధ్యక్షులు దామరుప్పల శేఖర్ పాల్గొన్నారు.

## తోట బిక్షపతి మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన ఆర్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి



**నర్సంపేట నవభారత్ ఆగస్టు 1**

నర్సంపేట మున్సిపాలిటీ 9 వ వార్డు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తోట బిక్షపతి మరణించగా వారి మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించిన ఆర్ ఎస్ ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి మాజీ ఎంపీపీ నల్ల మనోహర్ రెడ్డి పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్ ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి వెనుముద్దల శ్రీధర్ రెడ్డి, పట్టణ యూత్ అధ్యక్షులు రాయిడి దుష్యంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్స్ మండల శ్రీనివాస్, గ%శీ%ధె చంద్రమౌళి, వాసం సాంబయ్య శివరాత్రి స్వామి 4 వ వార్డు అధ్యక్షులు సంపంగి సాలయ్య, యూత్ నాయకులు దొమ్మాటి సంతోష్ , వలస సత్యం పట్టణ పార్టీ ముఖ్య నాయకులు 9 వార్డు స్థానిక పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# నీతి ఆయోగ్ సూచించిన ఆరు అంశాలలను

## చిట్టచివర ఉన్న గుత్తి కోయగూడాలకు చేరాలి.జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.

**ములుగు జిల్లా ప్రతినిధి/నవభారత్ ఆగస్టు 1:**

నీతి ఆయోగ్ సూచించిన ఆరు అంశాలలను చిట్టచివర ఉన్న గుత్తి కోయగూడాలకు అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ములుగు జిల్లా కన్నాయిగూడెం ఆకాంక్షా బ్లాక్, సంపూర్ణత అభియాన్ సమ్మాన్ సమారోహ్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గుర్తించిన దేశంలోని 500 ఆకాంక్షా బ్లాకులలో కన్నాయిగూడెం బ్లాక్ ఒకటి అని అన్నారు. సమిష్టి కృషి ఫలితంగా, అభివృద్ధి సూచికలలో గణనీయమైన ప్రగతిని సాధించామని తెలిపారు. సంపూర్ణత అభియాన్" అంటే కేవలం లక్ష్యాలను చేరుకోవడం కాదు, ప్రతి గ్రామంలో, ప్రతి ఇంటిలో సంపూర్ణ అభివృద్ధిని సాధించడమని,ప్రభుత్వ అధికారులు, ఫ్రంట్‌లైన్ వర్కర్లు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలందరి సహకారంతోనే సాధ్యమైతదని అన్నారు.మీరు కేవలం మీ విధులను నిర్వర్తించడమే కాకుండా, కన్నాయిగూడెం ప్రజల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావడానికి కృషి చేయాలన్నారు.ప్రణాళికలు సమర్థవంతమైన అమలు వల్లే ఈ బ్లాక్ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందనీ అన్నారు.గ్రామ స్థాయిలో ప్రజలకు ప్రభుత్వ పథకాలను చేరువ చేయడంలో, వారికి అవగాహన కల్పించడంలో, మరియు క్షేత్రస్థాయిలో వచ్చే సమస్యలను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, ఆర్థిక అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన వంటి కీలక రంగాలలో విశేష కృషి చేసిన జిల్లా, బ్లాక్ స్థాయి అధికారులను, వారి నిబద్ధతకు, అంకితభావానికి సత్కరించడం జరుగుతుందని అన్నారు. ఫ్రంట్‌లైన్ వర్కర్లకు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వి ఏ ఓ లు ఇతర ఫ్రంట్‌లైన్ వర్కర్లు - మీరుచేసిన కృషివల్లే ఈ కార్యక్రమంలో విజయంసాధించడం జరిగిందనీ అన్నారు.ఆకాంక్షా హాట్ ప్రారంభం.ఈ శుభసందర్భంగా మరొక ముఖ్యమైన కార్యక్రమాన్ని ప్రారంభించుకుంటున్నమని అదే "ఆకాంక్షా హాట్". స్వయం సహాయక బృందాలు తయారు చేసిన స్థానిక ఉత్పత్తులు, చేతివృత్తుల వస్తువులకు ఒక వేదిక కల్పించడమే ఆకాంక్షా హాట్ లక్ష్యం మని, మహిళా సాధికారతకు ఒక గొప్ప నిదర్శనం అన్నారు.ఆకాంక్షా హాట్ ద్వారా మహిళలు తయారు చేసిన వస్తువులకు మంచి మార్కెటింగ్ లభిస్తుందనీ, వారి కష్టానికి తగ్గ ప్రతిఫలం దక్కుతుందని అన్నారు. వారి ఆర్థిక స్వావలంబనకు తోడ్పడుతుందనీ, తద్వారా కుటుంబాలకు, సమాజానికి మేలు జరుగుతుందని తెలిపారు. మీరందరూ ఈ ఆకాంక్షా హాట్‌ను సందర్శించి, మన స్థానిక ఉత్పత్తులను కొనుగోలు చేసి, మన మహిళా స్వయం సహాయక బృందాలను ప్రోత్సహించాలని హితవు పలికారు.కన్నాయిగూడెం ఆకాంక్షా బ్లాక్ అభివృద్ధి కేవలం ఒక ప్రారంభం మాత్రమే, భవిష్యత్తులో ఇంకా అనేక లక్ష్యాలను సాధించాల్సి ఉందనీ, జిల్లా మరియు బ్లాక్ అధికారులు, ఫ్రంట్‌లైన్ వర్కర్లు, ప్రజలందరూ, ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వెంకట నారాయణ, ఎం పి డి ఓ



అనిత, ఎంపీఓ సాజిద, నీతి అయోగ్ కో ఆర్డినేటర్ రవీష్ , ఎం ఈ ఓ, ఎం ఏ ఓ, మండల అధికారులు, ప్రోగ్రాం ఆఫీసర్స్, సంబంధిత అధికారులు, తదితరులు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలి.

## - జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ములుగు జిల్లా ప్రతినిధి/నవభారత్ ఆగస్టు 1:**

ఇందిరమ్మ పథకం ద్వారా మంజూరైన ఇండ్ల నిర్మాణాలు శరవేగంగా, నాణ్యతతో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.శుక్రవారం ములుగు మండలం జగ్గన్నపేట గ్రామంలోని చిన్న గుంటూరు పల్లి లో, అన్నంపల్లి లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ లబ్ధిదారులతో మాట్లాడి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణ పనుల్లో జాప్యం జరగకుండా చూడాలని, ప్రతి ఇంటి నిర్మాణాన్ని నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులకు నిర్మాణ పద్ధతులపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, అవసరమైన మౌలిక సదుపాయాలు (విద్యుత్, నీరు, రోడ్లు) అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇసుక ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేస్తూ, తగిన మార్గదర్శకాలను పాటిస్తేనే లక్ష్యాన్ని సకాలంలో చేరగలమని తెలిపారు. నిర్మాణాలు పూర్తయిన వెంటనే లబ్ధిదారులు గృహ ప్రవేశం చేయగల పరిస్థితులు కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎం పి డి ఓ రామకృష్ణ, హౌసింగ్ ఏ ఈ, పంచాయితి కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.





# ప్రపంచ తల్లిపాల వారోత్సవం - 2025 పోస్టర్ ఆవిష్కరణ.

**నవభారత్ సిద్దిపేట ఆగష్టు 01.**

ప్రపంచ తల్లిపాల వారోత్సవం %-% 2025 సందర్భంగా పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం సిద్దిపేటలో ఆదరణతో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్ ముఖ్య అతిథిగా పాల్గొని తల్లిపాలపై ప్రజల్లో అవగాహన పెంచేలా రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... గ్రామస్థాయిలో, రూట్ లెవల్లో తల్లిపాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని, ప్రతి తల్లి తల్లి పాల ప్రాధాన్యతను తెలుసుకోవాలని సూచించారు.2025 థీమ్: బి"తల్లిపాలను ప్రాధాన్యతనివ్వండి %-% స్థిరమైన మద్దతు వ్యవస్థలను సృష్టించండి".ఈ థీమ్ ద్వారా తల్లి పాలను అందుబాటులోకి తీసుకురావడానికి దీర్ఘకాలిక మద్దతు వ్యవస్థల ఏర్పాటుపై దృష్టి పెట్టడం జరుగుతోంది.థీమ్ ప్రకారం:ప్రసూతి సెలవులపై సరైన విధానంతల్లులకు మద్దతు ఇచ్చే ఆరోగ్య సిబ్బందికి శిక్షణతల్లులకు పని ప్రదేశాల్లో సరైన మద్దతు వాతావరణంఇవన్నీ తల్లిపాలను ప్రోత్సహించేందుకు అవసరమైన చర్యలుగా పరిగణించాలి.





తల్లి పాలు ఇవ్వడం వల్ల తల్లికి, బిడ్డకు కలిగే ఆరోగ్య ప్రయోజనాలు, శారీరక అభివృద్ధి, రోగ నిరోధక శక్తి వంటి అంశాలపై అవగాహన కార్యక్రమాలు గ్రామస్థాయిలో నిర్వహించాలనే సంకల్పంతో ఈ వారోత్సవాలను ప్రారంభించామని అధికారులు తెలిపారు."అవగాహనే మార్గం తల్లిపాలు అనిర్వచనీయమైన వరం" అనే సందేశాన్ని అందరికీ చేరవేసేందుకు జిల్లా మొత్తం కార్యాచరణ ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అభివృద్ధి మరియుశిశు సంక్షేమ అధికారి లక్ష్మీకాంత్ రెడ్డి,సిద్దిపేట జిల్లాలోని అందరూ సీడీపీవోలు,పోషణ్ అభియాన్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్, ప్రాజెక్ట్ అసిస్టెంట్, ఐటీ కోఆర్డినేటర్, హబ్ సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టు దామెర రాజేందర్‌పై పెట్టిన అక్రమ కేసు ఎత్తివేయాలి

## ప్రభుత్వానికి టీడబ్ల్యూజేఎఫ్ డిమాండ్

## కలెక్టర్ ను కలిసిన జర్నలిస్టు నేతలు

**హన్మకొండ జిల్లా ప్రతినిధి నవభారత్ ఆగస్టు 01**

హన్మకొండ జిల్లాలో ఇటీవల సీనియర్ జర్నలిస్టు దామెర రాజేందర్ పై ఐనవోలు పోలీసులు పెట్టిన తప్పుడు కేసును వెంటనే ఎత్తివేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయకులు డిమాండ్ చేశారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, వల్లాల జగన్, బండి విజయ్ కుమార్, కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు కుడుతాడి బాపురావు, హన్మకొండ జిల్లా అధ్యక్షులు టీవీ రాజు, వరంగల్ జిల్లా అధ్యక్షులు జక్కుల విజయ్ కుమార్ తదితరులు గురువారం హన్మకొండ జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. జర్నలిస్టు దామెర రాజేందర్ పై ఐనవోలు పోలీసులు బనాయించిన తప్పుడు కేసు వివరాలను వారు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ రాజేందర్ గతంలో దాదాపు పదేండ్లు వివిధ పత్రికల్లో రిపోర్టర్ గా పనిచేశారని, ప్రస్తుతం సొంత పత్రికను నడుపుతున్నారని, ఐనవోలు తహశీల్దార్ కార్యాలయం లో జరుగుతున్న అక్రమాలపై రాజేందర్ పత్రికలో వరుస కథనాలు ప్రచురించారని తెలిపారు. దీనిని మనసు లో పెట్టుకున్న ఐనవోలు తహశీల్దార్ రాజేందర్ పై కుట్ర పన్ని పథకం ప్రకారం ఓ యూట్యూబర్ సహాయం తో పోలీసుల తో కుమ్మక్కై కావాలని తప్పుడు కేసు నమోదు చేయించి జైలుకు పంపించారని ఆరోపించారు. నీతి, నిజాయితీ తో వార్తలు రాస్తున్న జర్నలిస్టుల పై ఇలాంటి తప్పుడు కేసులు పెట్టడం సరైంది కాదని అన్నారు. కావాలని ఒకరిద్దరు రాజేందర్ పై సోషల్ మీడియా వేదికగా అసత్యాలు ప్రచారం చేస్తున్నారని, తప్పుడు ప్రచారాలు చేస్తున్న యూట్యూబర్ ను వదిలేసి ఏ తప్పు చేయని జర్నలిస్టు రాజేందర్ పై పోలీసులు అక్రమంగా కేసు బనాయించి వేధిస్తున్నారని అన్నారు.ఈ కుట్రపూరిత అక్రమ కేసు వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులైన అధికారుల పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. జర్నలిస్టు రాజేందర్ పై పోలీసులు పెట్టిన కేసును ఉపసంహరింప జేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఐనవోలు తహసీల్దార్ కార్యాలయం లో జరిగిన



భూములు, ప్లాట్ల అక్రమ రిజిస్ట్రేషన్ లపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. జర్నలిస్టులపై పోలీసులు పెట్టిన అక్రమ కేసుల కు బాధ్యులైన ఐనవోలు తహశీల్దార్, ఎస్ ఐ లను సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం, ఉన్నతాధికారు లు వెంటనే స్పందించి జర్నలిస్టు దామెర రాజేందర్ పై అక్రమ కేసు తొలగించక పోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేయాల్సి వస్తుందని మామిడి సోమయ్య హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొలమాని గోపాల్, పాలడుగుల సురేందర్, సభ్యులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నవభారత్
శనివారం 02 ఆగస్టు 2025

# ప్రజల ఆరోగ్యమే ముఖ్యం- రఘు




**ములుగు జిల్లా ప్రతినిధి/నవభారత్ ఆగస్టు 1:**
సీజన్ వ్యాధుల నుండి ప్రజలను కాపాడాలని,ఏటూరునాగారం మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో సమస్యలు లేకుండా సత్వరమే పరిష్కరించాలని, కాంగ్రెస్ పార్టీ ఏటూరునాగారం మండల కమిటి అధ్యక్షులు సి హెచ్. రఘు అధికారులను కోరారు. శుక్రవారం ఏటూరునాగారం యం పిడిఓ శ్రీనివాస్, గ్రామపంచాయతీ ఈ ఓ రమాదేవి ని కాంగ్రెస్ పార్టీ మండల కమిటి ఆధ్వర్యంలో వేరువేరు కలిసి గ్రామపంచాయతి సమస్యలు, వైద్యుల పై అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ శానిటేషన్, దోమల నివారణ చర్యలు చేపట్టాలని, కాచి వడపోచిన నీళ్ళు తాగాలని, ప్రజలకు అవగాహన కనిపించాలని, సీజన్ వ్యాధులనుండి రక్షించాలన్నారు. వివిధ శాఖల అధికారులతో మాట్లాడి వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులకు గురి కాకుండా చూడాలని వివిధ శాఖల అధికారులను కోరడం జరిగిందన్నారు.ఎంపీడీవో ఈ.ఓ సానుకూలంగా స్పందించిన్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ ఖలీల్ ఖాన్, జిల్లా యూత్ కార్యదర్శి ఎండీ గౌస్ పాషా, మాజీ సర్పంచ్ చేల వినయ్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల శ్రీనివాస్,ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ మెంబెర్ సునార్కని రాంబాబు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రామప్ప నుండి లక్కవరం వరకు నీటి కాలువ

### రెండు పంటలకు సాగునీరు అందిస్తాం.మంత్రి సీతక్క




**ములుగు జిల్లా ప్రతినిధి/నవభారత్ ఆగస్టు 1:**
రాష్ట్రంలోని రైతుల కోసం సాగునీటి వనరుల విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క తెలిపారు.
శుక్రవారం గోవిందరావుపేట మండలం లక్నవరం సరస్సులోని నీటిని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి లతో కలిసి పంట కాలువలకు విడుదల చేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, రామప్ప నుండి లక్కవరం వరకు నీటి కాలువను ఏర్పాటు చేస్తామని, దీని ద్వారా రైతులకు ఏడాదిలో రెండు పంటలకు నీరు అందించే అవకాశం ఏర్పడుతుందని వెల్లడించారు. మన పూర్వీకులు, ముఖ్యంగా కాకతీయులు ఊరిని అభివృద్ధి చేసేందుకు చెరువులను తవ్వించి సాగునీరు, తాగునీరు అందించేవారు....వారి ఆచారాలను అనుసరించి, గ్రామీణాభివృద్ధిని ఊహించుకోగలిగే ప్రణాళికలతో పని చేస్తున్నామని, చెరువుల్లో నీరు ఉంటే ఊరు పచ్చగా మారుతుందనీ, అదే స్ఫూర్తితో రైతులకు నీటి కొరత లేకుండా పనిచేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని రంగాల్లో కృషి చేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈ ఈ నారాయణ, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్,ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రాకాసి తండా వాసులకు ఇందిరమ్మ ఇండ్లుమంజూరు చేయాలి

### సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శీను డిమాండ్.



**పాలేరు ఆగస్టు1(నవభారత్)**
తిరుమలాయపాలెం మండలం పరిధిలోనిరాకాసి తండా వాసులు గత సంవత్సరం కురిసిన అకాల వర్షాలకు సర్వం కోల్పోయి ఉండటానికి ఇండ్లు లేక అనేక అవస్థలు పడుతున్నారని ఈ క్రమంలో వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను డిమాండ్ చేశారు. తిరుమలాయపాలెం మండలం రాకాసి తండాలో సిపిఎం ప్రతినిధి బృందం శుక్రవారం నాడు సందర్శించడం జరిగింది. గతంలో వరదలకు నష్టపోయి తీవ్రంగా నష్టపోయిన రాకాసి తండా వాసులను ఆదుకోవాలని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, ఏటి పైన నిర్మించిన చెక్ డాం వల్ల ప్రవాహానికి అడ్డుగా నిర్మించడం వల్ల తండ మొత్తం కూడా కొట్టకపోవడం జరిగిందని, నిర్మించిన వాటర్ చెక్ డాం ముందు భాగంలో పేరుకుపోయిన మట్టి తీయకపోవడం వల్ల పూర్తిగా ఆ గాడీలు పూర్తిగా మూసుకుపోయి దాని ఫలితంగా వరద ప్రవాహం ముందుకు పోవడం ఇబ్బందిగా మారిందని. ఇప్పటికైనా తండవాసులను ఆదుకోవాలని సిపిఎం బృందం అధికారులకు తెలియజేయడం జరిగింది. అనంతరం సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ గతంలో వరదలకు నష్టపోయి అనేక ఇబ్బందులు పడ్డ తండావాసులని ఆదుకోవాలని, ఏటి ప్రవాహం పై అడ్డుగా నిర్మించిన వాటర్ డ్యామ్ వల్ల పూర్తిగా తండా నష్టపోవాల్సిన పరిస్థితి వచ్చిందని వరదకు మేటలేసిన పేదల పంట భూములను బాగు చేసి ఆదుకోవాలని, గతంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ తండా వాసులకువేరే చోట ఇండ్లు కట్టిచ్చి తీసుకెళ్తామని హామీ ఇచ్చారని, అందుకు ఇండ్ల స్థలాలు ఇచ్చినప్పటికీ వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయకపోవడం వల్ల ఇక్కడే ఉండాల్సిన పరిస్థితి వస్తుందని, వరదలు వస్తే బిక్కుబిక్కు మంటూ ఉండాల్సిన పరిస్థితి వస్తుందని ఇప్పటికైనా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి తండావాసుల్ని ఆదుకోవాలని, ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు తుళ్లూరు నాగేశ్వరావు, పోట్ల వాసయ్య, దాసరి మహేందర్, ఆవుల దాసు, సహదేవ్, రాధాకృష్ణ, హంసలి వెంకన్న. పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

**సీజనల్ వ్యాధులు రాకుండా అవగాహన కల్పించాలి. క్షేత్రస్థాయిలో వైద్య క్యాంపులు నిర్వహించాలి.**
**నిత్యం ప్రజలకు వైద్యులు అందుబాటులో ఉండాలి. సరిపడా మందుల నిల్వలు ఉండాలి.**
**స్పెషల్ ఆఫీసర్ తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి ఐఏఎస్.**

**ములుగు జిల్లా ప్రతినిధి/నవభారత్ ఆగస్టు 1:**
తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఆదేశాల మేరకు సీజనల్ వ్యాధుల నియంత్రణ, పర్యవేక్షణ ప్రత్యేక అధికారి గా నియామకం అయిన (ఉమ్మడి వరంగల్ జిల్లాలకు ) తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, ప్రాజెక్ట్ డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీజనల్ వ్యాధుల నియంత్రణ పర్యవేక్షణ ప్రత్యేక అధికారి ( ఉమ్మడి వరంగల్ జిల్లాలకు ) తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, ప్రాజెక్టు డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో సీజనల్ వ్యాధులను నియంత్రించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు, సెక్రటరీ, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ లు ప్రత్యేక అధికారి గా నియమించిన సందర్భంగా.. శుక్రవారం ప్రత్యేక అధికారి ములుగు జిల్లా కేంద్రంలోని జనరల్ ఆసుపత్రిని సందర్శించారు.
ఈ సందర్భంగా హాస్పటల్ యందు ఫీవర్ వార్డును పరిశీలించి జ్వరంతో చికిత్స పొందుతున్న రోగుల వివరాలను అడిగి తెలుసుకుని వారికి వైద్య సేవలు ఏ విధంగా అందుతున్నాయి అని, వైద్యులు మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నారా అని ఆరా తీశారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధ్యక్షతన వైద్య ఆరోగ్యశాఖతో సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలపై జరిగిన సమీక్ష సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా సీజనల్ వ్యాధుల పై ప్రభుత్వము నియమించిన స్పెషల్ ఆఫీసర్ తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి ఐఏఎస్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ, మారుమూల గ్రామాలలో దోమల నియంత్రణకు యాంటీ లార్వా స్ప్రే చేయాలని, నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో ఆయిల్ బాలు వేసి దోమల నియంత్రణ గావించి మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా లాంటి వ్యాధులను నియంత్రించాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు.
పంచాయతీరాజ్ శాఖ జిల్లా అధికారులు, మండలాధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులతో వైద్య ఆరోగ్యశాఖ సమన్వయ పరచుకొని , గ్రామాలలో పరిశుభ్రతను ఏర్పరచాలని మురికి కాలువలో నీటి నిల్వలు ఉండకుండా చూడాలని కాలువలపై అంటీ లార్వా స్ప్రే చేయాలని దానితోపాటు క్లోరినేషన్ చేసిన నీటిని గ్రామస్తులకు సరఫరా చేయాలని,ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు గ్రామాలలో ఇంటింటి సందర్శన గావించినపుడు, ఇంటి చుట్టూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఇంటి యజమానులకు అవగాహన కల్పించాలని తెలిపారు అప్పుడే కీటకజనిత మలేరియా డెంగు వ్యాధులను నియంత్రించవచ్చునని వైద్య ఆరోగ్య శాఖకు సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల లో రాపిడ్ రెస్పాన్స్ టీమ్లను ఉప కేంద్రాలలో మానిటరింగ్ సూపర్వైజర్ లను నియమించి ఈ వర్షాకాలంలో వచ్చే మలేరియా డెంగ్యూ వ్యాధులను నియంత్రించడానికి పటిష్టమైన ప్రణాళికలను తయారు చేశామని, ఆరోగ్య కేంద్రాలలో పరీక్షల కొరకు రి ఏజెంట్లను కొనుగోలు చేయుటకు మరియు ఎమర్జెన్సీ మందుల నిమిత్తము నిధులను మంజూరు చేశామని గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహించడానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు తోపాటు ఆర్బీఎస్కే ఎం సి హెచ్ ఎప్పుడేమిక్ టీం లతో పాటు ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్లో పనిచేసే పల్లె దవకాన వైద్యాధికారులను నియమించామని వివరించారు. గుత్తి కోయ గ్రామాలలో మరియు ఇతర హైరిస్క్ గ్రామాలలో ఇప్పటికే యాంటీ లార్వా స్ప్రేలు నిర్వహించామని ట్రైబల్ వెల్ఫేర్ సోషల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలలో రెండు దఫాలుగా ఆరోగ్య శిబిరాలు నిర్వహించి పోషకార ప్రాముఖ్యతను వ్యక్తిగత పరిశుభ్రతను పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు, డి పి ఓ దేవ్ రాజ్, మున్సిపల్ కమిషనర్ సంపత్, సామాజిక ఆరోగ్య కేంద్రం ఏటూరు నాగారం





సూపరిండెంట్ డాక్టర్ సురేష్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పవన్ కుమార్, డెమో సంపత్ ఏ ఎం ఓ దుర్గారావు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్ రావు వెంకట్ రెడ్డి, భూపాల్ రెడ్డి, సాంబయ్య మానిటరింగ్ సూపర్వైజర్ సురేష్ బాబు ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల మిడ్లేవల్ హెల్త్ ప్రొవైడర్స్, ఇతర వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చెట్లతోనే మానవాళి మనుగడ

### వీచే గాలి స్వచ్ఛంగా ఉంటే ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరంగా ఉంటారు. ములుగు జిల్లాను అడవి జిల్లాగా తీర్చిదిద్దుదాం. మంత్రి సీతక్క.

**ములుగు జిల్లా ప్రతినిధి/నవభారత్ ఆగస్టు 1:**
నేటి బాలలే రేపటి భావితరాల పౌరుల తరహాలోనే ఈనాటి మొక్కలే రేపటి భారీ వృక్షాలుగా తయారవుతాయని, ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.శుక్రవారం ములుగు మండలం ఇంచర్ల గ్రామంలో ని ఏకో పార్కులో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, ఆర్ పి ఎఫ్ 39 బెటాలియన్ కమాండెంట్ ప్రశాంత్ కుమార్, టి జి ఎస్ పి 5 వ బెటాలియన్ కమాండెంట్ సుబ్రమణ్యం డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్, ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి లతో కలిసి వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ 25 వేల మొక్కలు నాటాలని లక్ష్యంతో సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడం ఆశించదగ్గ విషయమని అన్నారు. ములుగు జిల్లా పర్యటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతుందని పర్యటక ప్రాంతం తో పాటు దట్టమైన అడవులు ఉండటం పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని అన్నారు. ఈకో ప్రాంతంలో వాచ్ టవర్,వాక్ ఫాల్స్ ఏర్పాటు చేయడం చెప్పుకోదగ్గ విషయమని, అడవులను రక్షిస్తూనే పచ్చదనాన్ని కాపాడుకోవాలని సూచించారు. స్వచ్ఛమైన గాలి ద్వారా వారి ఆయుష్ పెరుగుతుందని, అడువులను కాపాడే విషయం లోతగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ములుగు జిల్లాను అడవి జిల్లాగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరు కృషి చేస్తూ పర్యావరణాన్ని కాపాడుకోవాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మా చిన్నతనంలో వన మహోత్సవం గురించి పుస్తకాలలో ప్రత్యేకంగా చదువుకున్నామని కానీ నేడు ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న వనమోత్సవం కార్యక్రమంలో భాగస్వాములు అవడం చాలా సంతోషంగా ఉందని కలెక్టర్ తెలిపారు. ములుగు జిల్లా ఎక్కువ అటవీ విస్తీర్ణం కలిగి ఉందని, జిల్లాలో వనదేవతలు కొలువై ఉన్నారని పేర్కొన్నారు. జిల్లా లో అన్ని వసతులతో కూడిన అద్భుతమైన పార్కు ఏర్పాటుకు అటవీ శాఖ అధికారులు కృషి చేశారన్నారు. ముఖ్యంగా విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే సామాజిక విలువలు, అడవుల వల్ల కలిగే లాభాలు, ఉపయోగాలు గురించి తెలుసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీఓ వసంతరావు, ఏ పి డి వెంకటనారాయణ, ఎఫ్ ఆర్ ఓ లు, ఎఫ్ డి ఓ లు, రేంజర్లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.







# జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ 11వ విడుతలో 54 మంది బాలకార్మికులకు విముక్తి

### - జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



**నవభారత్ కొత్తగూడెం ఆగస్టు 01**
బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో భాగంగా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్ -11 విడుతలో జిల్లా వ్యాప్తంగా 54 మంది బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చడానికి జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఈ రోజు ఒక ప్రకటనను విడుదల చేశారు.ఆపరేషన్ ముస్కాన్ 11 విజయవంతం కోసం జిల్లాలో 05 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు.ఇందులో భాగంగా జూలై 1 నుండి 31 వరకు నెల రోజుల పాటు ఆపరేషన్ ముస్కాన్ -11 కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరిగింది.ఇందులో 54 మంది బాలకార్మికులను గుర్తించడమైనదని తెలిపారు.ఇందులో 44 మంది మగ పిల్లలు,10 మంది బాలికలు ఉన్నారని తెలిపారు.ఈ 53 మందిని వారి తల్లిదండ్రులకు, ఒకరిని హోమ్ కి అప్పగించడం జరిగిందని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా చిన్న పిల్లలను పనిలో పెట్టుకున్న 39 మంది వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగిందని,13 మందికి నోటీసులు ఇవ్వడం జరిగిందని తెలిపారు.బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైన ఉన్నదని,బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు.అలాగే ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100/112 కి ఫోన్ చేసి పోలీసు వారికి సమాచారం అందించాలని తెలిపారు.ఆపరేషన్ ముస్కాన్ -11 లో భాగంగా బాలకార్మికులను వారి తల్లిదండ్రులకు అప్పగించిన ప్రత్యేక బృందాల సభ్యులను ఈ సందర్భంగా ఎస్పీ అభినందించారు.

విలేకరులు కావలెను.
నవభారత్ జాతీయ తెలుగు దినపత్రిక గత 15 సం॥ లుగా పాఠకుల ఆదరాభిమానాలు పొందుతూ అంచెలంచెలుగా ఎదిగి దినదినాభివృద్ధి చెందుతూ 16 సం॥లో అడుగు పెట్టి, ప్రతిరోజూ కొన్ని లక్షల మంది వీక్షిస్తున్న, నవభారత్ జాతీయ తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాల్లో అన్ని జిల్లా, నియోజకవర్గ, మండల కేంద్రాల్లో రిపోర్టర్‌గా పని చేయుటకు అనుభవజ్ఞులైన విలేకరులు కావలెను.
నవభారత్
జాతీయ తెలుగు దినపత్రిక
జి. వెంకటేశ్వర్లు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్
సెల్: 9849128915
# 1-1-508/1/A, Gandhi Nagar, Musheerabad Hyd-20

Printer, Publisher and Owned by THOOM NIKHIL Published from: H. No:1-1-650/7/A, Gandhinager, Musheerabad, Hyderabad-500029
Printed at SRI VARUN PRINTERS & PUBLICATIONS, H.No. 1-1-562/1, Gandhi Nagar ,Hyderabad-20,T.S,RNI NO: APTEL/2009/28704 Call: 9393725726,navabharathdaily@gmail.com

# రోడ్డు ప్రమాదంలో యువకుని మృతి

**నవభారత్ గుండ్లపల్లి ఆగస్టు 1**



ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని ప్రకాశం జిల్లా సంబంధించిన వ్యక్తి తన స్నేహితులతో కలిసి శ్రీశైలం దైవ దర్శనం కోసం వెళ్లి తిరుగి తన స్నేహితులతో స్వస్థలం ప్రకాశం జిల్లా ఆంధ్రప్రదేశ్ కు వెళ్లే క్రమంలో సరిగ్గా 4 గంటల సమయంలో 31/ 7/ 25 సాయంత్రం డిండి మండలం బొల్లనపల్లి గేటు వద్ద బండి నడుపుతున్న వ్యక్తి అతివేగం కారణంగా ఒక్కసారిగా రోడ్డు మీద పడడంతో మధ్యలో కూర్చున్నటువంటి వ్యక్తి అక్కడికక్కడే మరణించాడు బండి నడుపుతున్న వ్యక్తి మరియు వెనక కూర్చున్నటువంటి వ్యక్తులు ఇద్దరికీ గాయాలయ్యాయి ఈ విషయంపై సమాచారం అందుకున్న డిండి ఎస్ఐ సిహెచ్ బాలకృష్ణ విచారణ జరిపి కేసు నమోదు చేశారు.

# జిల్లాలో సీజనల్ వ్యాధులు రాకుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్ బి హైమావతి

**నవభారత్ సిద్దిపేట ఆగష్టు 01.**


జిల్లాలో సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలని వైద్య సిబ్బంది ఎల్లపుడు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా, మండల వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ తో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...గ్రామాల్లో డ్రై డే యాక్టివిటీస్ మెరుగవ్వాలని, తప్పనిసరిగా ఈ వారం మొత్తం డ్రై డే ఇంప్లిమెంటేషన్ చెయ్యాలని ఆదేశించారు. పి ఎచ్ సి లలో డిప్యూటెషన్ లో ఉన్నారని ఇతరత్ర సాకులు చెప్తూ విధులు నిర్వర్తించనీ డాక్టర్ పై కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. డెంగ్యూ, మలేరియా, కేసులు వస్తె ఆ ప్రాంతం చుట్టూ ఫగింగ్, స్ప్రేయింగ్ చేసి చుట్టూ పబ్లిక్ ను అవేర్నెస్ చెయ్యాలని తెలిపారు. ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో పంచాయతీ అధికారులు శుభ్రం చేయాలని తెలిపారు. ఇంటింటికి తిరిగి ఫీవర్ సర్వే వివరాలను అరా తీస్తూ, రోజు ప్రభుత్వ ఆసుపత్రిలో టి-హబ్ బృందం శాంపిల్స్ కలెక్ట్ చేసి పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. కొంత మంది పిఎచ్ సి, సిఎచ్ సి పరిధిలోని ఆశాలు, ఏఎన్ ఎం లు ప్రసవాలు ప్రవేట్ ఆసుపత్రి కి పంపిస్తున్నట్లు వివరాలు క్లుప్తంగా తన వద్దకు తీసుకురావాలని తెలిపారు. పిఎచ్ సి, సిఎచ్ సి లలో డాక్టర్ నుండి సిబ్బంది వరకు సమయానికి ఆసుపత్రి లో ఉండాలని ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అన్ని ఆసుపత్రికి సిసి కెమెరా, బయోమెట్రిక్ అటెండెన్స్ ఇంప్లిమెంటేషన్ చెయ్యాలని డిఎం అండ్ హెచ్ఓ



ధనరాజ్ కి తెలిపారు. అభ కౌంట్ డయాబెటిస్, రక్తపోటు రోగులను సబ్ సెంటర్ వారిగా తరుచు మానిటరింగ్ చెయ్యడం కోసం యాక్షన్ ప్లాన్ తయారు చెయ్యాలి. ఓపి కౌంట్, మెడికల్ ఆఫీసర్ కౌంట్, ఫార్మసిస్ట్ కౌంట్ అన్ని టాలీ కావాలి. గట్ల మల్యాల, మీర్జాపుర్, వర్గల్ పిఎచ్ సి కొత్త భవనాలు పూర్తై అతి త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. నిర్మాణం లో ఉన్న పలు ఆసుపత్రుల భవనాలను త్వరగా పూర్తి అయ్యేలా, వైద్య ఆరోగ్య శాఖ మరియు ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించాలని అదనపు కలెక్టర్ కి తెలిపారు. అన్ని గురుకులాల్లో అర్ బి ఎస్ కే టీమ్ రక్త పరీక్షలు నిర్వహించి హిమోగ్లోబిన్ శాతం తగ్గిన వారికి స్పెషల్ డైట్, వైద్యం చేస్తూ తరుచు ఏఎన్ఎం పర్యవేక్షణ చెయ్యాలని ఆదేశించారు. జిల్లాలో టిబి ముక్తా భారత్ లో భాగంగా ఆశాలు గుర్తించిన వారికి స్క్రీనింగ్, టెస్టింగ్, ట్రీట్మెంట్ ప్రక్రియ పూర్తి చెయ్యాలని తెలిపారు. కుకునూరు పల్లి పిఎచ్ సి లో మరియు రాజీవ్ రహదారి పక్కన గల పి ఎచ్ సి లలో తప్పనిసరి 108 వెహికల్ పెట్టాలని ఆదేశించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన

## ములుగు నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ మాజీ జడ్పీ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి.



**ములుగు జిల్లా ప్రతినిధి/నవభారత్ ఆగస్టు 1:**

ఏటూరునాగారం మండలం లోని కొండాయి గ్రామానికి చెందిన తాటి నవీన్ గౌడ్, హరిప్రియ ఏటూరునాగారం ఎస్ ఎల్ ఎన్ పంక్షన్ హాలో శుక్రవారం జరిగిన వివాహ కార్యక్రమానికి, బిఆర్ ఎస్ ములుగు నియోజకవర్గం ఇంచార్జి, మాజీ జడ్పీ చైర్ పర్సన్ బడే నాగ జ్యోతి హాజరై నూతన వదు వరులను ఆశీర్వదించారు.ఈ వివాహ విందు కార్యక్రమంలో వారితో పాటుగా ఏటూరునాగారం మండల పార్టీ అధ్యక్షులు గడదాసు.సునీల్ కుమార్, పట్టణ అధ్యక్షులు ఎండి.ఖాజాపాషా,జిల్లాసీనియర్ నాయకులు తుమ్మ.మల్లారెడ్డి, సప్పిడి.రాంనర్సయ్య,మాదరి.రామయ్య, వావిలాల.రాంబాబు,బట్టు. రమేష్, గండేపల్లి. నరసయ్య కాళ్ళ.రామకృష్ణ,మాదరి.చంద్రమౌళి, పెంచికల. లక్ష్మీనారాయణ, షాపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు మాదరి.రాంబాబు, కొండాయి చిన్ని,మెరుగు.వెంకటేశ్వర్లు,పాలకుర్తి. శ్రీనివాస్,కొండాయి గ్రామ కమిటీ అధ్యక్షుడు పాయం.రాకేష్,మాదరి చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

# బాల కార్మికులకు చేత పనులు చేయించుకుంటే కఠిన చర్యలు తప్పువు : జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్

**నవభారత్ నల్లగొండ జిల్లా ఆగస్టు 1**



ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమం ద్వారా నల్లగొండ జిల్లాలో రికార్డ్ స్థాయిలో బాల కార్మికులకు విముక్తి కల్పించిన నల్లగొండ పోలీసు శాఖ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఒక్క జూలై నెలలో 90 కేసులలో 106 మంది బాల కార్మికుల రెస్క్యూ..కౌన్సిలింగ్ ఇచ్చి తల్లిదండ్రులకు అప్పగించిన పోలీస్ లు పలకా బలపం పట్టి బడిబాట పట్టాల్సిన బాలలను వెట్టిచాకిరీతోనే బంధీ అయిపోతున్న పసిబాల్యాన్ని తమ చేతులతో ఒడిసి పట్టుకుని వారిని విముక్తుల్ని చేసింది నల్లగొండ జిల్లా పోలీసు శాఖ ఒక్కరు కాదు.. ఇద్దరు కాదు.. ఏంకంగా 106 మంది పసిపిల్లల భవితవ్యం అంధకారంలో మునిగిపోకుండా కాపాడింది.కేంద్ర హెూంశాఖ ఆదేశాల ప్రకారం రాష్ట్ర పోలీస్ శాఖ నేతృత్వంలో ప్రతీ ఆరు నెలలకొసారి ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ పేరుతో బాలకార్మికులు, వ్యభిచార కూపంలో చిక్కుకుపోయిన మైనర్లను, వీధిబాలలను, ఇటుకబట్టీలో నిర్బంధ కార్మికులుగా ఉన్నవారిని, ముష్టి మాఫియా చేతుల్లో బందీలుగా ఉన్నవారిని,ఇండస్ట్రియల్ కంపెనీల్లో పని చేసే వారిని కాపాడేందుకు ఈ కార్యక్రమాలను చేపట్టాం అని ఎస్పి శరత్ చంద్ర పవర్ అన్నారు.నల్లగొండ జిల్లా పరిధిలోని మూడు సబ్ డివిజన్లలో ఎస్పీ నేతృత్వంలో పోలీస్ శాఖ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ,లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, వివిధ డిపార్ట్మెంటు అధికారుల సమన్వయంతో టీమ్ లుగా ఏర్పడి ఒక్క జూలై నెలలోనే 90 కేసుల్లో 106 మంది పిల్లలను రెస్క్యూ చేయడం వీరిలో 94 మంది బాలలు 12 మంది బాలికలు వీరంతా ఎక్కువగా ఇతర రాష్ట్రాలు బీహార్, చత్తీస్గడ్, ఒరిస్సా, యూపీ మరియు ఆంధ్రప్రదేశ్ కి చెందిన వారు కావడం గమనార్హం.బాల కార్మికులకు చేత పనులు చేయించుకుంటే కఠిన చర్యలు తప్పువు అని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ హెచ్చరించారు.జిల్లాలో బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైనా ఉన్నదని,బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం బాధ్యతాయుతంగా కృషి చేయాలని అన్నారు.బాల కార్మికులకు చేత పనులు చేయిస్తున్న వారిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.వీధి బాలలను, బాల కార్మికులను చూసినప్పుడు, డయల్- 100 లేదా 1098 లేదా స్థానిక పోలీస్ వారికి సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ప్రజలకు సూచించారు.

# ప్రతి శుక్రవారం “డ్రై డే”గా పాటించండి

## ఇంటి లోపల, బయట నిలువ నీరు లేకుండా చూడండి : హాలియా మున్సిపల్ కమిషనర్ రామ దుర్గారెడ్డి

**నవభారత్ హాలియా ఆగస్టు 1**



దోమల వల్ల వచ్చే వ్యాధులు (మలేరియా, డెంగ్యూ మొదలైనవి) నివారించండి.ప్రతి శుక్రవారం “డ్రై డే”గా పాటించండి - ఇంటి లోపల, బయట నిలువ నీరు లేకుండా చూడండి అని సూచించారు హాలియా మున్సిపల్ కమిషనర్ రామ దుర్గారెడ్డి.

పాటించవలసిన ముఖ్య సూచనలు:

1- ఇంట్లో నిలువ నీరు ఉండకుండా చూసుకోవాలి. ఇంటిని శుభ్రంగా ఉంచాలి.

2- పాత టైర్లు, కొబ్బరిచిప్పలు, పగిలిన సీసాలు, ప్లాస్టిక్ కప్పులు, టీ కప్పులు తొలగించాలి.

3- వారానికి ఒకసారి నీటి డబ్బాలు, డ్రములు శుభ్రపరచాలి.

4- కూలర్లు, ఫ్రిజ్, నీరు నిల్వ కాకుండా పరిశుభ్రంగా ఉంచాలి.

5- కిటికీలు, డోర్లకు దోమల జాలీలు అమర్చుకోవాలి.

6- పరిసరాల్లో నీటి గుంతలు పూడ్చాలి. పెద్ద నీటి నిల్వల్లో ఇంజనాయిల్/ఆయిల్ బాల్స్ వేయాలి.

7- డోర్లు, వాష్‌రూమ్స్ మూలల్లో “హిట్ బ్లాక్” స్ప్రే వాడాలి.

8- పిల్లలు మరియు పెద్దలు ఫుల్ స్లీవ్స్ దుస్తులు ధరించాలి.

9- మస్కిటో రిపెలెంట్లు వాడాలి (కోయిల్స్, లిక్విడ్స్, క్రీములు).

గుర్తుంచుకోండి:“దోమలు కుట్టకుండా ఉండాలంటే, దోమలు పుట్టకుండా చేయాలి!” హాలియా మున్సిపల్ కమిషనర్ రామ దుర్గారెడ్డి.

# మహిళల భద్రతే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం

## షీ టీమ్స్ మరియు ఏ హెచ్ టి యు కార్యాలయాల్ని సందర్శించిన జిల్లా ఎస్పీ -రోహిత్ రాజు

**నేటి కేసరి పాల్వంచ ఆగస్టు 01.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళలపై జరుగుతున్న నేరాలను అడ్డుకొని వారికి న్యాయం చేయడానికి వీలుగా ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ తరపున ఏర్పాటు చేసిన టీజీ డబ్ల్యూ ఎస్ డబ్ల్యూ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేకమైన విభాగమే షీ టీమ్స్ అని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలిపారు. శుక్రవారం కొత్తగూడెం పట్టణంలోని చుంచుపల్లిలో గల షీ టీమ్స్ మరియు ఏ హెచ్ టి యు కార్యాలయాలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సందర్శించారు. ముందుగా షీ టీం మరియు ఏ హెచ్ టి యు కార్యాలయ పరిసరాలను పరిశీలించారు.మహిళలపై లైంగిక వేధింపులు,ర్యాగింగ్,ఈవ్ టీజింగ్, బ్లాక్మెయిలింగ్ మరియు ఇతర ఇబ్బందులు ఎదుర్కనే మహిళలు జిల్లా షీ టీమ్స్ ను నేరుగా సంప్రదించవచ్చని తెలిపారు.జిల్లా షీ టీమ్స్ ఫోన్ నంబరు 8712682131 కి ఫోన్ చేసి తమ సమస్యని తెలియజేసుకోవచ్చని అన్నారు.ఫిర్యాదు చేసిన వారి వివరాలు పూర్తిగా గొప్యంగా ఉంచబడతాయని అన్నారు.ఫిర్యాదు అందుకున్న వెంటనే నేరస్తుడిని షీ టీం కార్యాలయానికి కి పిలిచి వారి కౌన్సెలింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.పరిస్థితిని బట్టి నిందితుడిపై కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు.బాలికలకు ,మహిళలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా నిర్భయంగా షీ టీమ్స్ ను సంప్రదించాలని తెలియజేసారు.జనాలు రద్దీగా ఉండే ప్రదేశాలలో,రైల్వేస్టేషన్,బస్టాండ్లు మరియు కళాశాలల వద్ద షీ టీమ్స్ సభ్యులు నిరంతరం సంచరిస్తూ ఆకతాయిల ఆగడాలను నిరోధిస్తూ మహిళలకు అండగా నిలవాలని సూచించారు.మానవ అక్రమ రవాణా చేసి వారి అవయవాలను విక్రయించడం,వారితో వెట్టిచాకిరీ చేయించడం,వ్యభిచారంలోకి లాగడం,బాల్య వివాహాలు చేయడం లాంటివి జరగకుండా ఏ హెచ్ టి యు సిబ్బంది భాద్యతగా పనిచేయాలని సూచించారు.ఇటువంటి నేరాలు జరగకుండా ఉండడానికి నిరంతరం జిల్లా మొత్తం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు.మఫ్టీ దుస్తులలో సంచరిస్తూ నేరాలు జరగడానికి అవకాశం ఉండే ప్రదేశాలలో ఏ హెచ్ టి యు మరియు షీ టీం సిబ్బంది నిరంతరం సంచరిస్తూ ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో షీ టీం సీఐ రాము,ఏఎస్సై నాగయ్య,మరియు షీ టీం సభ్యులు మల్లికాంబ,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఐదేండ్ల లోపు పిల్లలను అంగన్వాడిలోనే కొనసాగించాలి

**నవభారత్ తోగుట ఆగస్టు 01**

సిద్దిపేట జిల్లా తొగుట మండలంలోనీ వివిధ గ్రామాలలో 5 సంవత్సరాల లోపు పిల్లలను ప్రీ ప్రైమరీ పేరుతో ప్రభుత్వ పాఠశాలలో చేర్చుకోవడం ఆపాలనీ కోరుతూ తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మండల విద్యా శాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ నాయకురాలు, సీఐటీయూ తొగుట మండల కన్వీనర్ ఎ వసంత మాట్లాడుతూ.. ఐసిడిఎస్ అంగన్వాడీ సెంటర్ పరిధిలో ప్రభుత్వ నిబంధన ప్రకారం పౌష్టికకారం అందించడం కొరకు ఐసిడిఎస్ ఏర్పడిందనీ తెలిపారు. ఐదు సంవత్సరాల వరకు పిల్లలను అంగన్వాడీలోనే కొనసాగించాలని, పౌష్టికాహారాన్నీ అందించాలని నిబంధన ఉన్నదనీ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రీప్రైమరీ పేరుతో ప్రభుత్వ పాఠశాలలో నమోదు చేయడం సరైంది కాదన్నారు. ప్రస్తుతం మండల పరిధిలోని వివిధ గ్రామాలలో 5 సంవత్సరాల లోపు చిన్నపిల్లలను ప్రీ ప్రైమరీ పేరుతో ప్రభుత్వ పాఠశాలలో చేర్చుకోవడం వలన అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల సంఖ్య గణనీయంగా తగ్గిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీని వలన చిన్న పిల్లలలో పౌష్టికాహార లోపం పెరుగుతుందని, అంగన్వాడి ఉద్యోగులకు, ఐసిడిఎస్ సేవలకు భద్రత లేకుండా పోతుందన్నారు. కావున పై విషయాలను పరిశీలన చేసి 5 సంవత్సరాల లోపు పల్లలను అంగన్వాడీ కేంద్రాలలోనే కొనసాగే విధంగా సహకరించగలరని అధికారులను, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రజిత, రాణి, భారతమ్మ, విజయ, పద్మ, భాగ్య, రేణుక, విజయ తదితరులు పాల్గొన్నారు.

